ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 10, ఆగష్టు 2025 16 పేజీలు



## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

ఖమ్మంకల్చరల్, ప్రభాతవార్త: అన్నాచెల్లెలి, అక్కాతమ్ముడి అప్యాయతకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలు శనివారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జిల్లా జడ్జిలకుబ్రహ్మకుమారీలు అరుణ అక్కయ్య ,గీతా అక్కయ్య, రమాదేవి అక్కయ్యలు రాఖీ కట్టారు.

# గిరిజనుల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం






- ఆదివాసీల సంస్కృతి అంతరించి పోకుండా కాపాడుకుందాం
- జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీవో సేవలు అభినందనీయం
- భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు
- భద్రాచలంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

2వ పేజీలో...

భద్రాచలం, ప్రభాతవార్త : కొండ కోనల్లో నివసించే ఆదివాసి నివాసి గిరిజనులు సంస్కృతి సాంప్రదాయాలను పాటించ డంలో ప్రపంచ స్థాయిలో ప్రత్యేక స్థానం ఉందని, అడవులలో నివసిస్తూ వాగులు వంకలు అటవీ సంపదను కాపాడుకుంటూ జీవనాన్ని పొందుతా రని, అటువంటి ఆదిమవా సుల గిరిజనులను ఆదర్శంగా తీసుకుంటే ప్రపంచ దేశ జనాభా సంస్కృతి, సాంప్రదాయాలు పాటించి ఆదివాసి తెగ అంతరించిపోకుండా కాపాడుకున్న వారమవుతామని భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. శనివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా భద్రాచలంలోని ఆదివాసి గిరిజన భవనంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు.

# సమాచారం వజ్రాయుధం




2వ పేజీలో...

- సమాచారం అడిగే హక్కు ప్రతి ఒక్కరికి ఉంది
- సమాచారాన్ని దుర్వినియోగం చేయటం నేరం
- సమాచార హక్కు చట్టం కమిషనర్ పివి శ్రీనివాస్

ఖమ్మం, ప్రభాత వార్త: సమాచారం అనేది వజ్రాయుధమని, అవసరమైన సమాచారాన్ని సేకరించి హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ పివి శ్రీనివాస్ అన్నారు. ఖమ్మంలోని ఐఎంఏ హాల్లో శనివారం ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టం అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.




ప్రముఖ సినీ నటులు తనికెళ్ల భరణి

# నాటకం నా తల్లి

ఖమ్మం కల్చరల్ ఆగస్టు 9 ప్రభాతవార్త: నాటకం తల్లి లాంటిదని ప్రముఖ సినీ నటులు తనికెళ్ల భరణి అన్నారు.ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు మూడవ రోజు జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఖమ్మం రావడమంటే నా తల్లి గారింటికి వచ్చినట్టు సంతోషంగా వస్తానన్నారు.

2వ పేజీలో...

## గిరిజనుల అభివృద్ధే

# రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

- విద్య,వైద్యానికి పెద్దపీట
- ఆదివాసీల సంస్కృతి అంతరించిపోకుండా కాపాడుకుందాం
- జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీవో సేవలు అభినందనీయం
- భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు
- భద్రాచలంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు



**భద్రాచలం, ప్రభాతవార్త :** కొండ కోనల్లో నివసించే ఆదివాసి నివాసి గిరిజనులు సంస్కృతి సాంప్రదాయాలను పాటించడంలో ప్రపంచ స్థాయిలో ప్రత్యేక స్థానం ఉందని, అడవులలో నివసిస్తూ వాగులు వంకలు అటవీ సంపదను కాపాడుకుంటూ జీవనాన్ని పొందుతారని, అటువంటి ఆదిమవాసుల గిరిజనులను ఆదర్శంగా తీసుకుంటే ప్రపంచ దేశ జనాభా సంస్కృతి, సాంప్రదాయాలు పాటించి ఆదివాసి తెగ అంతరించిపోకుండా కాపాడుకున్న వారమవుతామని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. శనివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా భద్రాచలంలోని ఆదివాసి గిరిజన భవనంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. జ్యోతి ప్రజ్వలన చేసి మహనీయుల చిత్రపటాలకు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు ,గంటల దొర, మల్లుదొర, కొమురం భీం వంటి ఎందరో ఆదివాసుల ప్రాణ త్యాగాల ఫలితంగా 1982వ సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి నెదర్లాండ్‌లో ఆదివాసీలు స్వేచ్ఛ స్వాతంత్రంగా జీవించడానికి 140 దేశాల ప్రతినిధులు పాల్గొని ప్రపంచ ఆదివాసి దినోత్సవం గా ఆగస్టు 9వ తేదీ నాడు తీర్మానం చేసినందున, ఆరోజు నుండి ప్రపంచం మొత్తం మంది ఆదివాసి తెగల గిరిజనులు వారి వారి సంస్కృతి సంప్రదాయాల పరంగా పండుగల ఆదివాసి దినోత్సవం జరుపుకుంటున్నారని అన్నారు.ఆదివాసీల సంక్షేమానికి ఐటీడీఏ ఎంతో కృషి చేస్తుందని, విద్య వైద్యం వ్యవసాయం మౌలిక వసతులకల్పన, గిరిజన సంక్షేమ హాస్టల్లో విద్యార్థినీ విద్యార్థుల రాష్ట్ర ప్రభుత్వం 40 డైట్ చార్జీలు, వందల శాతం కాస్మోటిక్స్ మరియు కొత్త మెనూ ప్రవేశపెట్టి పిల్లలకు పౌష్టికరమైన ఆహారం అందిస్తుందని, ప్రతి విద్యార్థి చదువుకుంటే ఏదైనా సాధించవచ్చు అని చదువుతోపాటు సాంస్కృతిక సాంప్రదాయాలు మరువకూడదని, ప్రతి గిరిజన కుటుంబాల ఆరోగ్యపరంగా మరియు గిరిజన యువతి యువకులకు వివిధ రంగాలలో శిక్షణ అందించి వారికి స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పొందడానికి సౌకర్యాలు కల్పిస్తున్నామని, గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినిలు మన భద్రాచలం నుండి ఆరుగురు డాక్టర్లుగా సీట్లు సంపాదించారని వారిని స్ఫూర్తిగా తీసుకొని మిగతా విద్యార్థులు కూడా డాక్టర్లు ఇంజనీర్లు కావాలని అందుకు విద్యార్థులు బాగా శ్రమించాలని అన్నారు. గిరిజన గ్రామాలలో వైద్యం పరంగా చాలా శ్రద్ధ తీసుకుంటున్నామని చెర్ల మణుగూరులలో సిహెచ్ సి సెంటర్లు ప్రారంభించి అధునాతన వైద్య పరికరాలతో డయాలసిస్ సెంటర్లు కూడా ప్రారంభించడం జరిగిందని అన్నారు. పోడు వ్యవసాయం చేసుకునే గిరిజన రైతులకు సబ్సిడీతో వెదురు మునగ పామాయిల్ పంటలు వేసుకునేలా ప్రోత్సహిస్తున్నామని, అలాగే చేపల పెంపకం ద్వారా కూడా ఆర్థిక పరిపుష్టి చెంది జీవనోపాధి పెంపొందించుకోవాలని అన్నారు. ఆదివాసి గిరిజన యువకులు భాషతోపాటు శాస్త్రీయ పరంగా కూడా మార్పులు రావాలని ప్రతి ఒక్కరికి వివిధ రంగాలలో శిక్షణ అందిస్తామని అలాగే తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందేలా చిన్న పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. గిరిజన సంక్షేమానికి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని ముఖ్యంగా కొండరెడ్ల సంక్షేమానికి పాటుపడతానని అన్నారు. అంతకుముందు ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, వివిధ ఆదివాసి సంఘాల నాయకులతో కలిసి స్థానిక అంబేద్కర్ కూడలి దగ్గర ఉన్న ఆదివాసి తెగల గిరిజనుల కోసం పోరాడిన అమరవీరుల స్థూపాలకు పూలమాలవేసి ఆదివాసి జెండా ఆవిష్కరణ చేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజనుల పిల్లల కొరకు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఆశ్రమ పాఠశాలలు ,వసతిగృహాలు గురుకుల పాఠశాలలు నెలకొల్పి వారి విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ,గిరిజనులు స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక చేకూర్పు చేసుకొని జీవించడానికి ఐటిడిఏ ద్వారా అనేక రకాల సంక్షేమ పథకాలు అర్హులైన గిరిజనులకే అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ మరియు పిఓ, సబ్ కలెక్టర్ గిరిజన అభివృద్ధి కోసం ఉత్సాహం చూపుతున్నారని, గిరిజనులకు సంబంధించిన ఏ సమస్య ఉన్న మా దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, ఐటిడిఏ పీవో బీ.రాహుల్‌లు మాట్లాడుతూ ... గిరిజనులకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, ప్రవేశపెట్టిన నూతన పథకాలు, లబ్ధిపొందిన వారి జాబితా వాటి వినియోగం, విద్యపై తీసుకున్న శ్రద్ధ వంటి అంశాలను వివరించారు. గిరిజన భవన్లో ఏర్పాటుచేసిన ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన నృత్యాలను వారు తిలకించారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ ఆదివాసి నాయకులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గిరిజన సంక్షేమానికి మరియు ఆదివాసి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు, గిరిజన విద్యార్థినీ విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు, కోయ బాషా పరిరక్షణ కొరకు మరియు గిరిజన తెగల ఇలవేల్పుల పరిశోధనకు చూపిస్తున్న అభిమానాన్ని గుర్తించి వివిధ గిరిజన సంఘాల నాయకులు పిఓను గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ , ఏవో సున్నం రాంబాబు, ఏసీఎంఓ రమేష్, ఏటిడిఓ గొడిశాల అశోక్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, ఏడి అగ్రికల్చర్ భాస్కర్, ఆర్సిఓ, డిఎం జిసిసీ సమ్మయ్య, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, డిటిఆర్ఓఎఫ్ఆర్ లక్ష్మీనారాయణ, జిసిడిఓ అలివేలు మంగతాయారు, ఏపీవో పవర్ వేణు, డీఎస్ఓ ప్రభాకర్ రావు, జేడీఎం హరికృష్ణ,గిరిజన సంఘాల నాయకులు పూణే కృష్ణ దొర ,పాయం రవి వర్మ, శరత్ బాబు, మురళి, రమేష్, పుల్లయ్య, వీరస్వామి, సుధారాణి ,అరుణ ,వెంకటరావు వీరభద్రం వివిధ గ్రామాల నుండి వచ్చిన గిరిజన సంఘాల నాయకులు, పాఠశాల విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# నాటకం నా తల్లి

## ప్రముఖ సినీ నటులు తనికెళ్ల భరణి.

**ఖమ్మం కల్చరల్ ఆగస్టు 9 ప్రభాతవార్త:** నాటకం తల్లి లాంటిదని ప్రముఖ సినీ నటులు తనికెళ్ల భరణి అన్నారు.ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు మూడవ రోజు జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఖమ్మం రావడమంటే నా తల్లి గారింటికి వచ్చినట్టు సంతోషంగా వస్తానన్నారు.నాటకాన్ని బతికిస్తున్న (నా తల్లి) మన వెన్నెల కు రావడం నాకు సంతోషంగా ఉందని అన్నారు. నన్ను ఎంతో ఆత్మీయంగా ఆహ్వానిస్తున్న వెన్నెల బృందానికి అభినందనలు. తెలిపారు. ఆదరిస్తున్న కళా పోషకులు కళాభిమానులు ప్రేక్షకుల అందరినీ అభినందించారు. వెన్నెల ఇలాగే విరాజిల్లాలని ఆకాంక్షి ంచారు. నాటకాలు వేసి ఈ స్థలం, తనికెళ్ళ తో తెలియని అనుబంధం ఈ ప్రాంతం మీద ఉందన్నారు.విశిష్ట అతిథి ప్రముఖ సినీ దర్శకులు దశరథ్ మాట్లాడుతూ నా ఖమ్మం జిల్లా పేరును దశ దిశల చాటుతున్న వెన్నెల కార్యక్రమ నిర్వహణ చేస్తున్న మూడు సంస్థల పెద్దలు మా కుమారన్నకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేముల సదానందం అధ్యక్షత వహించగా డివైస్ చౌదరి అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి నగర మేయర్ పూనుకోలు నీరజ నాగపర్తి రవి నిలువుల విజేత కురవెల్లి ప్రవీణ్ కుమార్ కిలార్ రామకృష్ణ కర్నాటి కృష్ణ దేవేంద్ర మోటమర్రి జగన్నాథం ఎస్ కుమార్, కాళ్ల పాపారావు తదితరులు పాల్గొన్నారు. ఒక కళాకారుడు కన్నబోయిన అంజయ్య నెల వెన్నెల పురస్కార నందించి ఘనంగా సత్కరించారు.తొలుత నెల నెల వెన్నెల ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు మూడవరోజు ప్రారంభ సూచకంగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం తో లాంచనంగా ప్రారంభమైంది. డాక్టర్ వేల్పుల విజేత మొదటగా జ్యోతి వెలిగించి ప్రారంభించారు అన్నా బత్తుల సుబ్రమణ్య కుమార్ డాక్టర్ మోటమర్రి జగన్మోహన్రావు కె దేవేంద్ర, చీఫ్ పాట్రన్స్ డాక్టర్ నాగబత్తిని రవి కురువెళ్ల ప్రవీణ్ కుమార్, ప్రజానాట్యమండలి జగన్, వేముల సదానంద్ తదితరులు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్నారు. నాటక పోటీల్లో న్యూ స్టార్ట్ మోడరన్ థియేటర్ ఆర్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ విజయవాడ వారు సమర్పించు ఐ హేట్ ఇండియా నాటిక అరవింద ఆర్ట్స్ తాడేపల్లి విడాకులు కావాలి నాటిక మిత్ర క్రియేషన్ హైదరాబాద్ వారు సమర్పించు ఇది రహదారి కాదు నాటిక అద్భుతంగా ప్రదర్శించారు.





# సమాచారం వజ్రాయుధం

## సమాచారం అడిగే హక్కు ప్రతి ఒక్కరికి ఉంది

## సమాచారాన్ని దుర్వినియోగం చేయటం నేరం

## సమాచార హక్కు చట్టం కమిషనర్ పివి శ్రీనివాస్

**ఖమ్మం ఆగస్టు 9, ప్రభాత వార్త:** సమాచారం అనేది వజ్రాయుధమని, అవసరమైన సమాచారాన్ని సేకరించి హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ పివి శ్రీనివాస్ అన్నారు. ఖమ్మంలోని ఐఎంఏ హాల్లో శనివారం ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టం అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సమాచార హక్కు అనేది దుర్వినియోగం చేయటం కోసం కాదని, దీనిని అడ్డుపెట్టుకొని కొంతమంది డబ్బుకు ప్రలోభాలకు గురిచేస్తూ అడ్డదారులు ఎంచుకోవడం మంచిది కాదని హెచ్చరించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005 అనుగుణంగా సమాచారం కోరిన వారికి సకాలంలో సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత అప్పిలేట్ అధికారిపై ఉందన్నారు.వ్యక్తిగత సమాచారాన్ని సైతం సంబంధిత వ్యక్తికి నోటీసులు జారీ చేసి పది రోజుల్లోగా సమాచారాన్ని ఇవ్వాలా లేదా అనేది ఆ నోటీసు ద్వారా తెలియపరచవచ్చుని, ఇవ్వాల్సిన అవసరం లేదని ఆ వ్యక్తి చెప్పినా కూడా సంబంధిత అధికారులు తమ పరిధిలో తప్పకుండా ఆయా సమాచారాన్ని నిబంధనలకు లోబడి ఇవ్వాల్సి ఉంటుంది అన్నారు. సమాచారం కోరే వ్యక్తి దాని సంబంధించిన నిబంధనలు తెలిసి ఉండాలని ఆర్టిఐ యాక్ట్ ప్రతి ఒక్కరు తెలుసుకొని సంబంధిత సమాచారాన్ని పొందవచ్చు అని అన్నారు. దుర్వినియోగం చేసే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు కంభంపాటి నారాయణరావు, జగదీష్, న్యాయవాది తిరుమల రావు, ప్రముఖ వైద్యులు గోంగూర వెంకటేశ్వర్లు, డాక్టర్ సుబ్బారావు, శ్రీనివాస్ ,టి యు డబ్ల్యూ జే టి జే ఎఫ్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, పలువురు వైద్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సందర్శించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం ఆగస్టు 9, ప్రభాత వార్త:** ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదివారం సందర్శించారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నిర్వహణను పరిశీలించెందుకు ఆకస్మికంగా సందర్శించిన పోలీస్ కమిషనర్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేసి, ట్రాఫిక్ నిర్వహణలో ఉన్న సవాళ్లను మరియు అవకాశాలను గురించి చర్చించారు. ముఖ్యంగా నగరంలో ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరచడానికి మరియు ప్రజలకు మెరుగైన సేవలను అందించడానికి కృషి చేయాలని,ఎంఫోర్స్ మెంట్ పై దృష్టి పెట్టాలని అదేశించారు.సిసిటివి కెమెరాల విస్తరణ, ట్రాఫిక్ సమస్య, సంఘటన సమయంలో ప్రతిస్పందన, జరిమానాల వసూలు, ట్రాఫిక్ పరికరాలపై సమీక్ష జరిపారు. అదేవిదంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా వ్యక్తిగత సంస్థలు మరియు మునిసిపల్ కార్పొరేషన్ అధికారుల సమన్వయంతో సరైన పార్కింగ్ స్థలాలను గుర్తించాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో స్వాధీనం చేసుకున్న వాహనాల పార్కింగ్ మరియు నిర్వహణను పరిశీలించారు. ఇది కాకుండా, ఇతర ట్రాఫిక్ నిర్వహణ పద్ధతులపై చర్చించారు.



# రైతు బీమాకు దరఖాస్తుల ఆహ్వానం
## 13 లోగా దరఖాస్తు చేసుకోవాలి



కామేపల్లి,ఆగస్టు 9 ప్రభాత వార్త:
రైతు బీమా పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఖమ్మం సహాయ వ్యవసాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు,కామేపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారా దేవి శనివారం కోరారు.జూన్ 5, 2025 నాటికి కొత్తగా పట్టాదా రు పాస్ పుస్తకం కలిగి 18 నుంచి 59 ( 14.8.1966 నుండి 14.8.2007 మధ్య జన్మించిన వారై ఉండాలి) సంవత్స రాల వయసు కలిగిన రైతులందరూ రైతు బీమా పథ కం కొరకు ఆయా వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి రైతు బీమ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.గతంలో రైతు బీమా చేసుకున్న రైతులు బీమా లో మార్పులు,చేర్పులు, ఆధార్ లేదా నామిని చనిపోతే మార్పులు కొరకు మాత్రం చివరి తేదీ 12.8.2025 అని తెలిపారు.

13.08.2025 తేదీ రైతు బీమా పథకం కొరకు దరఖాస్తు చేయుటకు చివరి తేదీ అని తెలిపారు.ఈ విషయాన్ని గమనించి కొత్తగా జూన్ 5,2025 నాటికి కామేపల్లి మండలంలో కొత్తగా పట్టా పాస్ బుక్స్ వచ్చిన రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి ని కలిసి రైతు బీమా పథకం కొరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.దరఖా స్తు పత్రానికి పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్,నామిని ఆధార్ కార్డు జిరాక్స్,ఆధార్ కార్డులో 18 సంవత్సరాలు నుంచి 59 సంవత్సరాలు వయస్సు కలిగిన రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ మేరకు కొమ్మినేపల్లి పంచాయితీలో ప్రచారం నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. అర్హులైన రైతుల నుండి ఏ డి ఏ కొంగర వెంకటేశ్వరరా వు, ఏవో బి.తారా దేవి,ఏఈ వో భాస్కర్ రైతు బీమా దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో రైతులు బండి ఉపేందర్,పల్లె ఉపేందర్, బండి నాగేశ్వరరావు,వెంకట మ్మ తదితరులు పాల్గొన్నారు.

## సంతోషానందాలలో రక్షాబంధన్ వేడుకలు

..కొణిజర్ల ఆగస్టు 09 ప్రభాత వార్త:





భారతదేశ హిందూ సాంప్రదాయ పండుగల్లో భాగంగా అత్యంత నిష్కాప్రీతిగా జరుపుకునే స్నేహ, రక్త బంధువుల పండుగ రాఖీ పౌర్ణమి (రక్షాబంధన్). సోదరులు సోదరీమణుల మధ్య ఉన్న ప్రత్యేకమైన చెదరని నమ్మక బంధానికి ప్రతీకగా చెప్పుకొని జరుపుకోవడం పురాతన కలం నుండి ఆనవాయితీలో భాగమే. ఇట్టి రాఖీ పండుగను పురస్కరించుకొని శనివారం కొణిజర్ల మండలంలో గ్రామ గ్రామాన ఆడపడుచులు తమ అన్నదమ్ములకు ఘనంగా రాఖీలు కట్టి దేవుని దయతో సుఖసంతోషానందాలతో నూరేళ్ల ఆయుష్షు కలిగి వర్ధిల్లాలని ఆడపడుచులు దీవెనలు అందించారు.

ఈ సందర్భంగా ఆడపడుచులు మాట్లాడుతూ మాతోటి రక్తబంధువులు, స్నేహితులు ఆయురారోగ్యాలతో కలకాలం సంతోషంగా ఉంటూ, మాపై రక్షణ బాధ్యతగా కలిగి ఉండాలని దీవెనలుకోరి,సుదూర ప్రాంతాల నుండి రావడం ప్రయాసతో కూడుకున్నదైనా తోడబుట్టిన వారి కోసం తమ పుట్టినిల్లుకి రావడం గొప్ప భాగ్యం అని సంతోషాన్ని వ్యక్తి పరిచారు.

ఈ సందర్భంగా గ్రామాల్లో ఎక్కడ చూసినా ఆడపడుచులు సంతోషానందాలతో సందడి వాతావరణం సంతరించుకుంది.ఇట్టి రాఖీ వేడుకలను కుల, మత,భేదం లేకుండా ప్రజలందరూ భిన్నత్వంలో ఏకత్వంతో జరుపుకొని భారత దేశ ఖ్యాతిని చాటారు.

## అన్నదాతలకు రాఖీలు కట్టిన వ్యవసాయ అధికారి

కామేపల్లి,ఆగస్టు 9 ప్రభాతవా ర్త:



కామేపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి భూక్యా తారాదేవి రాఖీ పౌర్ణమి నాడు పొలం బాట నిర్వహించారు.కొమ్మినేపల్లిపంచాయతీ పరిధిలోని గ్రామాలలో వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయ పనులు నిర్వహిస్తున్న అన్నదాతలకు శనివారం రాఖీలు కట్టారు. స్వీట్లు తినిపించి ఆశీర్వదించా రు.వానా కాల లో సాగుచేసిన పంటలు అధిక దిగుబడిని ఇవ్వాలని తద్వారా అన్నదాత లు ఆర్థికంగా బలోపేతమై ప్రగతి పథంలో పయణించాల ని,మండలం వ్యవసాయ రంగంలో ఆదర్శంగా నిలవా లని ఈ సందర్భంగా ఆమె ఆకాంక్షి ంచారు.అన్నదాతలకు బొట్టు పెట్టి రాఖీలు కట్టి స్వీట్లు తినిపించి అంతా వారికి మంచి జరగాలని ఆశీర్వదించారు. వ్యవసాయ సాగులో మె ళకువలఖిపై రైతులకు ప్రత్యక్ష పద్ధతిలో క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి చైతన్య పర్చడం జరిగింది.పండుగ నాడు ఏవో పొలం బాట నిర్వహించడంతో రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు జలగం మంగపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం



కామేపల్లి,ఆగస్టు 9 ప్రభాత వార్త:
ప్రపంచ ఆదివాసి దినోత్స వం ను తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో శనివారం ఘనంగా కామేపల్లి మండలం ఊటవా గు గ్రామంలో నిర్వహించారు. వేడుకల విశిష్టతను ఈ సందర్భంగా వివరించారు. ఆదివాసీల అభివృద్ధి సంక్షేమానికి పాలక ప్రభుత్వాలు పాటుపడాలని వారి హక్కులను సంరక్షించా లని కోరారు.అనంతరం ఊటుకూరు,పింజరమడుగు, మద్దులపల్లి,కెప్టెన్ బంజర గ్రామాలలో జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ,జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు, గంగరాజు, సోమయ్య,ముఖేష్, రవీందర్,వెంకటేశ్వర్లు, కొరపాటి సీతారాములు,చిన్న రామచంద్రయ్య,అనంత రాములు,ఎట్టి రాములు, మీసం కోటేష్,రాంబాబు,బుర్ర వెంకటేశ్వర్లు,రాములు పాల్గొన్నారు.

## కోదాడకు జవహర్ నవోదయ విద్యాలయం..

..కోదాడ, ఆగస్టు 9, ప్రభాతవార్త :
పట్టణంలోని కేఆర్ఆర్ డిగ్రీ కాలేజీ సమీపంలో 19.12 ఎకరాల స్థలంలో 50 కోట్ల రూపాయల వ్యయంతో జవహర్ నవోదయ విద్యాలయ పాఠశాల మంజూరి అయినట్లు రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన జీవోను శనివారం విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం రూ. శాశ్వత స్థలం నిర్మాణానికి 50 కోట్లు. నవోదయ విద్యాలయ సమితి (ఎన్వీఎస్) ప్రధాన కార్యాలయం టెండ ర్లు ఖరారు చేసినట్లు తెలిపారు. నిర్మాణం త్వరలో ప్రారంభమై రెండేళ్లలో పూర్తవుతుందని, జిల్లా కలెక్టర్ జెఎన్వి ఛైర్మన్ గా వ్యవహరిస్తారనీ పేర్కొన్నారు. జవహర్ నవోదయ విద్యాలయ పాఠశాలలు గ్రామీణ ప్రాంతాల్లోని కేంద్ర పాఠశాలల వ్యవస్థ, దీనిని 1986 సంవత్సరంలో అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ స్థాపించారు. ఇది గ్రామీణ జనాభాకు 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు ఉచిత నివాస విద్యను అందించే కేంద్ర ప్రభుత్వ ఆధారిత విద్యా సంస్థ. పూర్తిగా నివాస సంస్థ అయిన ఈ పాఠశాల జిల్లాలోని ప్రతిభావంతులైన పిల్లలకు ఉచిత, నాణ్యమైన ఆంగ్ల మాధ్యమం సిబిఎస్ఇ నమూనా విద్యను అందిస్తుందనీ పేర్కొన్నారు. విద్యార్థులందరికీ ఉచిత బస, వసతి, నాణ్యమైన విద్య లభిస్తుంది. కేంద్ర ప్రభుత్వం అన్ని పాఠ్యపుస్తకాలు, నోట్బుక్లు, పాఠశాల సంచులు, నాలుగు జతల పాఠశాల యూనిఫాంలు, బూట్లు, చెప్పులు మరియు ఇతర రోజువారీ వినియోగ స్థిర వస్తువులను ఉచితంగా అందిస్తుంది.

# నేరాలు-దారుణాలు

## తృటిలో తప్పిన పెనుప్రమాదం

అశ్వాపురం(ప్రభాత వార్త)





మణుగూరు నుండి కొత్తగూడెం వెళుతున్న పల్లె వెలుగు బస్సు మార్గమధ్యంలో మిట్టగూడెం వద్ద వెనుక రెండు టైర్లు ఊడిపోయినాయి.అసలే రాఖీ పౌర్ణమి కావటం తో ప్రయాణికులు కూడా ఎక్కువగానే ఉన్నారు.టైర్లు ఊడిపోయి ప్రక్కనే టూ వీలర్ పై ప్రయాణం చేస్తున్న వారికి తగిలి వారికి తీవ్ర గాయాలైనవి.వీరిని మెరుగైన చికిత్స కోసం భద్రాచలం తరలించారు.ప్రయాణికులు బస్సు ట్రావెలింగ్ కెపాసిటీ ని మించి ఉన్నారని,అధిక లోడ్ కారణంగానే ప్రమాదం సంభవించిందని,దురదృష్టవశాత్తు అదుపుతప్పివుంటే ప్రయాణికులకు పెనుప్రమాదం జరిగేదని,సంబంధిత అధికారులు భద్రత పై కూడా దృష్టి పెట్టాలని ప్రత్యక్ష సాక్షులు తెలియచేసారు.

## రాగితీగ దొంగలించిన వ్యక్తులు అరెస్టు.




పినపాక, ప్రభాతవార్త,ఆగస్టు 9.
మండల పరిధిలోని సింగిరెడ్డిపల్లి గోదావరి వద్ద ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ సంబంధించిన ట్రాన్స్ఫారం లోని రాగి తీగ దొంగతనానికి పాల్పడిన ఐదుగురు దొంగలను పోలీసులు అరెస్టు చేశారు.ఇ బయ్యారం పోలీస్ స్టేషన్లో శనివారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి వివరాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాగి తీగ చోరీ ఘటనలో దొంగతనానికి ఉపయోగించిన వ్యక్తులతో పాటు వారి వద్ద నుంచి కియా కారు,4 లక్షల రూపాయల విలువైన రాగి తీగ,ఐదు చరవాణీలు,ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ట్రాన్స్ఫారంలోని రాగి తీగను దొంగిలించిన కేసును తక్కువ సమయంలో చాకచక్యంగా ఛేదించిన ఇ బయ్యారం సి ఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ సురేష్ లను డీఎస్పీ రాఘవేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## గంజాయి పట్టివేత

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 09 :
మణుగూరు మండలం తోగ్గూడెం గ్రామం వద్ద పోలీసులు శనివారం



32కేజీల గంజాయి పట్టుకున్నారు. మణుగూరు సీఐ పాటి నాగబాబు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని తోగ్గూడెం గ్రామం వద్ద శనివారం ఉదయం ఎస్సై రంజిత్ ఆధ్వర్యంలో వాహనతనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో భద్రాచలం నుంచి వరంగల్కు ఆటోలో తరలిస్తున్న 32కేజీల గంజాయిని పట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరిసీతారామరాజు జిల్లాకు చెందిన శ్రీనివాస్, మహబూబాబాద్కు చెందిన కుమార్లు ఆటోలో వస్తుండగా తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్సైని చూసి అనుమానాస్పదంగా కనిపించడంతో ఆటోను పరిశీలించారు. అందులో 15ప్యాకెట్ల గంజాయి పట్టుబడింది. దీంతో వారిని అదుపులోకి తీసుకొని గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు రూ.16లక్షలు ఉంటుందని సీఐ తెలిపారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవంను శోభాయనీయంగా జరుపుకున్న ఆదివాసీలు

**- హక్కులపై అందరూ అవగాహన కలిగి ఉండాలి**

**- మహానుభావులు కొమరం భీమ్, భీర్సా ముండా, సోయం గంగులను మరువకుడదు**



**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 09(ప్రభాతవార్త):**
అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని అన్నపురెడ్డిపల్లి మండలం పెంట్లం గ్రామపంచాయతీలోని ఆదివాసీలు ఘనంగా శనివారం నిర్వహించుకున్నారు. అడవి తల్లి ఒడిలో పుట్టిన ఆదివాసీ బిడ్డలు. ప్రకృతితో మమేకమై... ఆకుపచ్చనిలాంటి జీవనంను కొనసాగిస్తూ... ఆర్థిక అభివృద్ధికై భూమినే నమ్ముకొని. కర్షకులై శ్రామిస్తున్న ఆదివాసీలు... వారి సంస్కృతి సాంప్రదాయాలు, హక్కుల పరిరక్షణకై ఐక్యరాజ్యసమితి ప్రకటించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవంను పెంట్లం గ్రామపంచాయతీ ప్రధాన సెంటర్లో నిర్వహించారు. ఆదివాసీలు అధిక సంఖ్యలో పాల్గొని. శోభాయనీయంగా జరుపుకున్నారు. కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి స్నేహ భావాల ఐక్యతను చాటుతూ... గ్రామ పెద్దలు ఆకుపచ్చని జెండాను ఆవిష్కరించి. ఘనంగా నిర్వహించారు. హక్కుల సాధనలో ప్రాణాలర్పించిన మహానుభావులు కొమరం భీమ్, భీర్సా ముండా, సోయం గంగులను మరువకుడదని. హితవు పలికారు. ఆదివాసీ హక్కులు, పీసా యాక్ట్, అటవీ హక్కులపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆదివాసీ దినోత్సవ కార్యక్రమంలో తాటి వెంకటేశ్వర్లు, తాటి మురళీ, చేపా వీరాస్వామి, తాటి రామచంద్రరావు, సవలం ప్రకాష్, కారం శివ, తాటి రమేష్, సోయం నాగేశ్వరావు, కొర్సా వెంకటేశ్వరరావు, కొర్సా నాగరాజు, తాటి శివ, కుర్సం నాగరాజు, కొర్సా రాముల, మడివి కామేష్, కురం శ్రీను, కొర్సా నాగరాజు, మడివి రాంబాబు, మడకం సోమేష్, కారం రాజులు, గుండి వీరభద్రం, మడకం మహేశ్వరి, మడకం భద్రమ్మ, సడియం లక్ష్మీ, చేపా పుష్ప తదితర గిరిజనులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బాలాజీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 09(ప్రభాతవార్త):**



అన్నపురెడ్డిపల్లి గ్రామంలో శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామికి పూజా కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. గ్రామంలో కొలువైన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణ మాసం, శ్రావణ నక్షత్రమున స్వామివారి పుట్టినరోజు సందర్భంగా ఆలయ మేనేజర్ పివి రమణ పర్యవేక్షణలో పూజారులచే నిర్వహించిన స్వామి వారి కళ్యాణం, సుదర్శన హోమం. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం చేశారు. పూజా కార్యక్రమంలో భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## చంద్రాలగూడెంలో ఆదివాసీ దినోత్సవం

**- యువకులకు క్రీడా సామాగ్రి అందజేసిన డీఎస్పీ సతీష్‌కుమార్**



**పాల్వంచ క్రైం, ఆగస్టు 9 – ప్రభాతవార్త:**
ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పాల్వంచ మండలంలోని చంద్రాల గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న పాల్వంచ డీఎస్పి సతీష్ కుమార్, పాల్వంచ రూరల్ ఎస్సై బి సురేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డీఎస్పి మాట్లాడుతూ... ఆదివాసి యువత అన్ని రంగాల్లో రాణించాలని అలాగే చదువుల్లో ఉన్నతంగా రాణించాలని యువత ఎలాంటి చెడు వ్యసనాలకు అలవాటు కాకూడదని మత్తు పదార్థాలకు చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదు అని అలాగే సైబర్ నేరాలకు గురికాకూడదు అని సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలని అలాగే చదువుల్లో ఉన్నతంగా రాణించాలని అన్నారు. గ్రామీణ రైతాంగం పంట సాగు సమయంలో నకిలీ విత్తనాల విక్రయ దళారుల చేతుల్లో మోసపోకూడదని సూచించనైనది అలాగే చిన్నపిల్లలను ఉద్దేశిస్తూ చదువుకునే పిల్లలు మంచిగా చదువుకోవాలని ఆకర్షణ పేరుతో మోసపోకూడదని జీవితాలను నాశనం చేసుకోకూడదని పిల్లలకు సూచించారు. పెద్దలకు వారి పిల్లల పట్ల పర్యవేక్షణ కలిగి ఉండాలని సూచించనైనది. అలాగే ఆదివాసి యువకులు మంచిగా చదువుకోవాలని అలాగే అన్ని రంగాల్లో ఉన్నతంగా రాణించాలని ఆశించనైనది. యువకులకు వాలీబాల్ కిట్లులను అలాగే చిన్న పిల్లలకు స్లేట్ (పలకలను ) అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, చంద్రాల గూడెం, తుమ్మలగూడెం, రేగుల గూడెం, మామిడిగూడెం, రాళ్లచిలక గ్రామాలకు చెందిన పెద్దలు మహిళలు యువకులు పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో నిర్వహించిన చండీహోమం

**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 09(ప్రభాతవార్త):**



అన్నపురెడ్డిపల్లి గ్రామంలో వెలసిఉన్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో పౌర్ణమిని పురస్కరించుకొని చండీ హోమం శనివారం నిర్వహించారు. పూజ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మల్యాల నరసింహారావు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. చండీ హోమం అనంతరం తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. పూజా కార్యక్రమంలో ఆలయ మేనేజర్ పివి రమణ, ఆలయ సిబ్బంది భక్తులు ఉన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు



**పినపాక, ప్రభాతవార్త, ఆగస్టు 9:**
ఆగష్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవన్ని జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని గ్రామాలలో ఆదివాసి జెండాలను ఆవిష్కరించి అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఆదివాసీల హక్కుల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు గొగ్గల రామకృష్ణ దొర అన్నారు. మండలం పరిధిలోని జానంపేట, ఇ బయ్యారం క్రాస్ రోడ్ లలో గల కొమరం భీం విగ్రహాల కు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివాసీ వీరుల త్యాగాలను స్మరించుకుని ఆదివాసి గిరిజన సంప్రదాయాలతో ఆదివాసి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు చందా సంతోష్ , పలు ఆదివాసి సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆదివాసీల ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవడానికి, వారి భాష, ఆచారాలను కాపాడుకోవడానికి ఐక్యంగా పోరాడాలన్నారు. ఆగస్టు 9న జరుపుకునే ప్రపంచ ఆదివాసీ దినోత్సవం, ఆదివాసీల హక్కుల గురించి అవగాహన కల్పించడానికి, వారి ఐక్యతను చాటడానికి ఒక అవకాశం అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐ వెంకటేశ్వర్లు ప్రపంచ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలు ఉన్నత చదువులు చదువుకోవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నుంచి ఏ సహాయం అవసరమైనా సంప్రదించవచ్చని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో ఆదివాసి మండల నాయకులు కొమరం శ్రీను, కుర్సం సారయ్య, పాయం హనుమంతరావు, పోలెబోయిన శ్రీను, వట్టం కొండయ్య, తోలేం అర్జున్, పలు ఆదివాసీ సంఘాల నాయకులు, మహిళాలు, ఉద్యోగులు, యువకులు, పలు రాజకీయ పార్టీల మాజీ ప్రజా ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటింటికి బీజేపీ కార్యక్రమం



**పాల్వంచ టౌన్, ఆగస్టు 9 – ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని పాండురంగాపురం గ్రామంలో, బీజేపీ నాయకుడు దాసరి రమేష్ ఆధ్వర్యంలో "ఇంటింటికి బీజేపీ" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మోడీ గత 11 సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ గృహాల గోడలపై వాల్ పోస్టర్లు అతికించారు. అదేవిధంగా, ప్రతి కుటుంబానికి జరిగిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు భూక్యా సీతారాం నాయక్, బుడగం రవి, పానిశెట్టి వెంకటేశ్వర్లు, దోమల రమేష్, భూక్యా వెంకట్, డీ. రాజు, మాలోత్ ప్రశాంత్, మాదారపు లక్ష్మణ్, నరేష్ , మల్లం సాగర్ , సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలు ఉన్నత లక్ష్యం సాధించే దిశగా ముందుకు సాగాలి

**ప్రభాతవార్త ఏటూరు నాగారం ఆగస్టు 9:**
ఆదివాసీలు ఉన్నత లక్ష్యం సాధించే దిశగా ముందుకు సాగాలని, ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రభుత్వంనిరంతరం కృషి చేస్తుందని, ములుగు జిల్లా అంటేనే ఆదివాసి జిల్లా అని , జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవము సందర్భంగా శనివారం ఆదివాసి నాయకులు, అధికారులు గిరిజనులు స్థానిక వై జంక్షన్ నందు గల కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు . అనంతరం వై జంక్షన్ నుండి ఆదివాసి నాయకులు గిరిజనులు సాంప్రదాయంత్యాలతో ఐటీడీఏ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐటిడిఏ ఏటూరు నాగారం కార్యాలయ ఆవరణంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలసి శ్రీ కొమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గిరిజన భవన్ లో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను కలెక్టర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు, డి. డి. పోచం, ఎస్ ఓ రాజ్ కుమార్, పీసా కోఆర్డినేటర్ ప్రభాకర్, ఆదివాసీ నాయకులు, సంబంధిత అధికారులు, మహిళలు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- రహదారుల నిర్మాణంతో గ్రామాలను అనుసంధానిస్తున్నాం
- ప్రతి గ్రామానికి పక్కా రహదారుల నిర్మించేదిశగా ప్రణాళిక
- రవాణా సౌకర్యం మెరుగుపడితేనే గ్రామాలు అభివృద్ధి సాధిస్తాయి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- 2.50కిలోమీటర్ల నన్యాతండా - బేతంపూడి రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



కొత్తగూడెం, ఆగస్టు 9 – ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాలకు రవాణాసౌకర్యం మెరుగుపర్చేందుకు ముమ్మరంగా రహదారుల నిర్మాణాలు చేపడుతున్నామని, రహదారుల నిర్మాణం, అభివృద్ధిపై ప్రత్యేక ద్రుష్టి సారించి అనతికాలంలోనే పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పంచాయతిరాజ్ రోడ్లశాఖ రూ.1.80కోట్ల నిధులతో మండలంలోని బేతంపూడి నుంచి నల్లవాగు మీదుగా నాన్యతాండా వరకు 2.50కిలోమీటర్ల బిటి రోడ్డు పనులకు శనివారం కూనంనేని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన శంకుస్థాపన సభలో కూనంనేని మాట్లాడుతూ... ప్రతి గ్రామానికి పక్కా రహదారి సౌకర్యం కల్పించి రవాణావ్యవస్థను మెరుగుపర్చడంతో పాటు గ్రామాలు, పట్టణాలను అనుసంధానించేందుకు నిరంతర కృషి జరుగుతోందని, రవాణా సౌకర్యం మెరుగుపడితేనే గ్రామాలు అభివృద్ధి సాధిస్తాయని అన్నారు. పంచాయతి రాజ్ శాఖా నుంచి నియోజకవర్గంలో 8.50కిలోమీటర్ల రహదారుల నిర్మాణానికి రూ.15కోట్లు మంజూరయ్యాయని త్వరలో పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. రహాదారులతోపాటు ప్రజల కనీస అవసరాలైన విద్యుత్ సౌకర్యం, వైద్యం, డ్రైన్ల, త్రాగునీటి వసతి కల్పించేందుకు చేసిన కృషి ఫలితంగా ఇప్పటివరకు 80శాతం మేర పనులు పూర్తికాగా, కొన్ని గ్రామాల్లో నిర్మాణదశలో ఉన్నాయన్నారు. త్వరలోనే నియోజకవర్గంలో సమస్యలులేని గ్రామాలు ఆవిష్క ృతమవుతాయని, మునుపెన్నడూ లేని అభివృద్ధిని సాధించి చూపెడుతున్నామన్నారు. నిర్మాణ పనుల్లో కచ్చితంగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ప్రజల నుంచి ఫిర్యాదులు అందితే ఉపేక్షించేదిలేదని దీనికి అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. శంఖుస్థాపనికు వచ్చిన ఎమ్మెల్యే కూనంనేనిని శాలువా, పూలమాలలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సొసైటీ చైర్మన్ హన్మంతరావు, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్యా దస్రు, మండల కార్యదర్శి కొమారి హన్మంతరావు, జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు, టి.పాపారావు, ధర్మారావు, మూడు గణేష్, కొమారి కృష్ణ, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పోరాట యోధుడు కొమరంభీం

- భీం పోరాట స్ఫూర్తితో హక్కుల సాధనకు ఆదివాసీలు ఉద్యమించాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా
- సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవం



కొత్తగూడెం టౌన్, ఆగస్టు 9 – ప్రభాతవార్త:

ఆదివాసీల హక్కుల పోరాట నీదుడు కొమరం భీం అని, ఆదివాసీల సంక్షేమ, వారి అభ్యున్నతికోసం తన తుదిశ్వాసవరకు పోరాడిన యోధుడు భీం అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిపిఐ, తెలంగాణ గిరిజన సమాఖ్య, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శనివారం సిపిఐ జిల్లా కార్యాలయంలో కొమరంభీం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ... ఆదివాసీల జీవన విధానాన్ని గుర్తించి వారి అభ్యున్నతికోసం పాలకులు కృషి చేయాలనే ఉద్దేశంతోనే ఐక్యరాజ్య సమితి ఆగస్టు 9వ తేదీని ప్రపంచ ఆదివాసీ దినోత్సవంగా ప్రకటించిందని గుర్తుచేశారు. కొమరంభీం, మల్లుదొర, సమ్మక్క, సారక్క లాంటి ఎందరో ఆదివాసీ నాయకులు రాజంగం కల్పించిన చట్టాల, ఆదివాసీ హక్కుల అమలుకోసం ప్రాణత్యాగాలు చేశారని, పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఇప్పటికి ఆదివాసీలు అభివృద్ధికి నోచుకోవడం లేదని అన్నారు. జల్ జంగల్ జమీన్లపై ఆదివాసీలకే సంపూర్ణ హక్కులు ఉన్నాయని, ఆదిలాబాద్ జిల్లా జోడేఘాట్ కేంద్రంగా ఆదివాసీ ప్రజలను కూడగట్టి నిజం నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి అమరుడైన ధీరుడు కొమరం భీం అని అయన సేవలను కొనియాడారు. ప్రపంచ వ్యాపితంగా ఆదివాసీలు ఇంకా అన్ని రంగాల్లో వెనుకబడి వున్నారని దీనికి పాలకుల నేరపూరిత నిర్లక్ష్యమే కారణమని విమర్శించారు. ఆదివాసీలు కలిసికట్టుగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమన్నారు. భీం పోరాట స్ఫూర్తిని కొనసాగించి గిరిజన చట్టాల అమలు, పరిరక్షణకోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్య దస్రు, కందుల భాస్కర్, జిల్లా సమితి సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు, భూక్య శ్రీనివాస్, ప్రజాసంఘాల నాయకులు పల్నాటి ప్రశాంత్, నర్సయ్య, బోయిన విజయ్ కుమార్, షాహీన్, విజయలక్ష్మి, బాణోత్ శ్రీనివాస్, రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నంగారభేరి లంబాడీహక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవం



చుంచుపల్లి, ఆగస్టు 9 – ప్రభాతవార్త:

స్థానిక చుంచుపల్లి తండాలో జరిగిన ప్రపంచ గిరిజన ఆదీవాసి దినోత్సవ వేడుకల సందర్భంగా ముఖ్యఅతిథిగా న్యాయవాది, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ బాణోత్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబులు పాల్గొని జెండా ఎగురవేసిన అనంతరం వారు మాట్లాడుతూ... ఆదివాసీల చరిత్రను చెరిపేయొద్దని ప్రకృతిని ఆరాధించే ఆదివాసీలు.. భాష, మతం, సంస్క ృతిని ఏర్పరచుకొని ప్రత్యేకత కలిగి ఉన్నారని. సమాజానికి దూరంగా జీవిస్తున్న గిరిజన తెగల ఉనికి లేకుండా చేసే కుట్రలో భాగంగా ఏజెన్సీలో ఖనిజ సంపదను దోచుకొని కేంద్ర ప్రభుత్వ చర్యలపై తీవ్రంగా మండిపడ్డారు గోర్ బోలి భాషను భారత రాజ్యాంగంలో 8వ షెడ్యూల్ లో చేర్చాలని. ఏజెన్సీలో 100 శాతం ఉద్యోగాలు స్థానిక గిరిజనులతో భర్తీచేయాలని, గిరిజనుల సంస్క ృతీ, సాంద్రాయాలను పరిరక్షించి, ప్రపంచ గిరిజన ఆదివాసి దినోత్సవ వేడుకలను నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారిక సెలవు దినంగా ప్రకటించాలని గిరిజన చట్టాలను పటిష్ఠంగా అమలు చేసి గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపురెడ్డి వీరబాబును ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్ నాయక్, ప్రధాన కార్యదర్శి నవీన్ నాయక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు కున్సోత్ కిషన్ నాయక్, కోశాధికారి భాస్కర్ పవార్, పవన్, సురేష్, బాబు నాయక్ హునా బాయి, బుజ్జి బాయి, బిక్షపతి, గోపి, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చుంచుపల్లి, ఆగస్టు 9 – ప్రభాతవార్త:

మండలంలోని చుంచుపల్లి 33/11 కేవీ సబ్ స్టేషన్‌లో విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ హేమచంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేసి మరమ్మతు పనులు చేయడం జరుగుతుందని, గొల్లగూడెం, బస్టాండ్, బర్లిపిట్, బర్మాక్యాంప్, విద్యానగర్, రాంనగర్, రామాంజనేయ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, గాంధీ కాలనీ, వికలాంగుల కాలనీ, ఎక్స్ సర్వీస్‌మెన్ కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# అనుబంధాల పండుగ రాఖీ...

- ప్రేమ, నమ్మకం, రక్షణ అనే విలువలను గుర్తు చేసే పవిత్రమైన ఆచారం రాఖీ పౌర్ణమి
- కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం, ఆగస్టు 9 – ప్రభాతవార్త:



భారతీయ సంస్క ృతిలో రాఖీ పండుగకు విశిష్టమైన స్థానం ఉందని, అనుబందాల పండుగగా రాఖీ పండుగను జరుపుకోవడం మన సంస్క ృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. బ్రహ్మ కుమారి మటం, భారత జాతీయ మహిళా సమాఖ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆద్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, ఎమ్మెల్యే నివాసం, శేషగిరిభవన్లో శనివారం రాఖీ పండుగను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కూనంనేనికి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాకు బ్రహ్మకుమారి మటం సభ్యులు, మహిళాసమాఖ్య కార్యకర్తలు రాఖీలు కట్టి, స్వీట్లు పంపిణీ పంపిణి చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ శ్రావణమాసంలో వచ్చే విశిష్టమైన పండుగ రాఖీ పండుగని అన్నారు. ఈ పండుగకోసం తోబుట్టువులంతా ఏడాదంతా ఎదురుచూస్తుంటారని, వీది నిర్వహణలో ఎంత దూరం ఉన్నప్పటికి కుటుంబ సభ్యులందరిని ఒక్కటి చేసి కుటుంబ బాంధ్యవ్యాంన్ని, బందుత్వాన్ని గుర్తు చేస్తుందన్నారు. రాఖీ పండుగ మన సమాజంలో ప్రేమ, నమ్మకం, రక్షణ అనే విలువలను గుర్తుచేసే పవిత్రమైన ఆచారమని, సోదర, సోదరీమణుల బంధాన్ని మాత్రమే కాకుండా పరస్పర గౌరవం, మానవతా భావన, సామాజిక ఐక్యతను బలపరుస్తుందన్నారు. ఈ సాంప్రదాయాన్ని కాపాడుకోవడం, యువతకు అందించడం మనందరి బాధ్యత. సోదరులు సోదరీమణుల రక్షణకే కాక, సమాజం మొత్తానికి రక్షకులుగా నివాలన్నారు. తనకు రాఖీ కట్టిన బ్రహ్మకుమారి మటం సభ్యులకు, మహిళా సమాఖ్య నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.

# 14న జరిగే ధర్నాను జయప్రదం చేయండి...

- కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 9 – ప్రభాతవార్త:



ఈనెల 14వ తేదీన కొత్తగూడెం ఏరియా జిఎం ఆఫీస్ ముందు నిర్వహించే ధర్నా జయప్రదం చేయాలని ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పిలుపునిచ్చారు. ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో జరిగే ఈ ధర్నాకి కార్మికులంతా పెద్ద సంఖ్యలో హాజరై కార్మికుల సమస్యలపై గళం విప్పాలన్నారు. శనివారం ఏరియాలోని జీకే ఓసిలో రజాక్ పర్యటిస్తూ కార్మికులతో కలిసి మాట్లాడారు, ఐఎన్‌టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాలతో కార్మికుల పెండింగ్ సమస్యల సాధన లక్ష్యంగా ఈ నెల 14వ తేదీన ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు గోపు కుమారస్వామి, విప్లవ రెడ్డి, భీముడు, పోశం శ్రీనివాస్, కొమురయ్య భరత్ సీతారామరాజు వసంత కుమార్ నాగమోహన్ దుర్గా సింగ్, రవీంద్ర రావు, లక్ష్మణ్ రాజు, రవీందర్, ఎస్ శ్రీనివాస్, రెడ్డి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# రాఖీలు కట్టి.. గింజలు నాటుదాం

**- పర్యావరణపరిరక్షణకు మాదిగప్రోలు విద్యార్థుల సంకల్పం**

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 9 – ప్రభాతవార్త:**

రాఖీ పౌర్ణమి సందర్భంగా మాదిగప్రోలు ఎంపీ పీఎస్ పాఠశాల విద్యార్థులు పర్యావరణానికి అంకితం చేసిన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. 'రాఖీలు కట్టండి – గింజలు నాటండి – పర్యావరణాన్ని పరిరక్షించండి" అనే నినాదంతో, వివిధ రకాల గింజలతో స్వయంగా రాఖీలు తయారు చేసి సోదరులు, సోదరీమణులకు కట్టారు.ఎకో ఫ్రెండ్లీ పద్ధతిలో తయారు చేసిన ఈ రాఖీలు భవిష్యత్తులో మొక్కలుగా పెరిగి, పచ్చదనాన్ని పెంపొందిస్తాయని ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థులు పర్యావరణ హిత సందేశాన్ని అందించడమే కాకుండా, ప్రతీ రాఖీ... ఒకపచ్చని మొక్క అని, సోదరభావం... పచ్చని భవిష్యత్తు.. గింజలు నాటు.. భూమిని కాపాడు... రాఖీతో ప్రేమబంధం, ప్రకృతితో జీవన బంధం... సృజనాత్మకతతో కూడిన ఆచరణాత్మక పద్ధతిని ప్రదర్శించారని పాఠశాల సిబ్బంది ప్రశంసించారు. వినూత్న కార్యక్రమం పట్ల ఎంఈవో కృష్ణ ప్రత్యేకంగా అభినందించారు.





అదే విధంగా కలెక్టర్ ఆదేశాలతో జిల్లాలో ఉన్న పాఠశాలల విద్యార్థులను విత్తనాల సేకరణలో భాగంగా మా పాఠశాలలో 160 కేజీల వివిధ రకాల విత్తనాలు సేకరించామని చెప్పారు.

# మండలంలో ఘనంగా జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలు...

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 9 – ప్రభాతవార్త:**



లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలో శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మండల ఆదివాసీల ఆద్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆదివాసీల ఆరాధ్య దైవం కొమరం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ వారి పోరాట స్ఫూర్తి, పోరాట పటిమను కొనియాడారు. కాకతీయులపై శ్రీ సమ్మక్క సారలమ్మల వీరోచిత తిరుగుబాటు, ఆంగ్లేయులపై బిర్సా ముండా



ఉద్యమాలను ఆదర్శంగా తీసుకొని ఆదివాసీల హక్కుల సాధనకై ఐక్యపోరాట కార్యాచరణ చేసి సమస్యలు పరిష్కరించుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఈసారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మనాజిల్లలో అధికారికంగా ఆదివాసీ దినోత్సవం జరిపినందుకు ప్రజాపాలన ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు పోడియం.బాలరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూణ్నె. శ్రీనివాస్, మాజీ సర్పంచ్ తాటి.పద్మ, నాగమణి, అనిత, శోభారాణి, కుమారి, రాములమ్మ, ఏఈడబ్ల్యూసీఏ నాయకులు తెల్లం.వెంకటేశ్వర్లు, జేజే రాంబాబు, పెండకట్ల.కృష్ణయ్య, పోలెబోయిన.వెంకటేశ్వర్లు, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు పూణ్నె.నర్సయ్య, చుంచు.జగన్, తాటి. తిరుమల్, తాటి.అశోక్, కుంజ.హైమవతి, ళిగిది ఆదివాసీ ఉద్యోగులు సూరిబాబు, సారయ్య, చింత.రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవం, రాఖీ పౌర్ణమి సందర్భంగా రక్తదానం

**- యంగ్ ఇండియన్ బ్లడ్‌డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదానం**

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 9 – ప్రభాతవార్త:**

యువత ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని, అలాగే రక్త గ్రహీత ఎవరైతే ఉంటారో వారి కుటుంబ సభ్యుల నుండి కుటుంబ సభ్యులు నుండి గానీ లేదా వారి స్నేహితుల నుంచి గానీ, ఏ బ్లడ్ గ్రూప్ అయినా పర్వాలేదు కనీసం ముగ్గురు డొనేట్ చేయడానికి ముందుకు రావాలని ముగ్గురు ద్వారా రక్తదానం చేయాలని యంగ్ ఇండియా బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు జే.బాలు అన్నారు. శనివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవం, రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో సీనియర్ జర్నలిస్టులు. నమస్తే తెలంగాణ భానోత్ వీరు. ఆదాబ్ శ్రీనివాస్‌లు రక్తదానం చేశారు. రక్తదానం చేయడంలో జర్నలిస్టులు ముందుకు రావడం శుభ సూచికమని సమాజంలో అనేక మార్పులకు జర్నలిస్టులు నాంది పలుకుతున్న తరుణంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు జర్నలిస్టులు ముందుండాలని కోరారు. ప్రతి ఇంటి నుండి ప్రతి ఒక్కరూ మరొకరి ప్రాణం కాపాడడం కోసం రక్తదానం చేసే కార్యక్రమంలో భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు. సమాజంలో



అనేక సంఘటనలను ప్రతినిత్యం అందరం చూస్తున్నామని, రోడ్డు ప్రమాదాలు, గర్భిణీలు, వ్యాధిగ్రస్తులు, అనేక రుగ్మతులకు గురై అనేకమంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని అటువంటి వారిపై సేవా దృక్పథంతో ప్రతి ఒక్కరూ మెలగాల్సిన అవసరం ఉందన్నారు. యంగ్ ఇండియా బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆపదలో ఉన్న ఎవరికి అయినా ఏ సమయంలోనైనా రక్తం కావాల్సి వస్తే మేమున్నామంటూ భరోసానిస్తాము. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్. సీనియర్ జర్నలిస్టులు. భానోత్ వీరు. ఆదాబ్ శ్రీనివాస్. తారక రామారావు. బానోతు రాందాస్ నాయక్. ఉపాధ్యాయులు బాలు. భరత్. ఫౌండేషన్ సభ్యులు జుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# జబల్పూర్ నుండి సికింద్రాబాద్ వరకు శక్తిపుంజ్ ఎక్స్‌ప్రెస్ రైలు...

**- లక్ష్మారెడ్డి డిమాండ్‌కు ఎంపీ ఈటెల రాజేందర్**

**కొత్తగూడెం, ఆగస్టు 9 – ప్రభాతవార్త:**

సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్‌జబల్పూర్ నుండి సికింద్రాబాద్ వరకు శక్తిపుంజ్ ఎక్స్‌ప్రెస్ పొడిగింపునకు సంబంధించి, కోల్ సెక్టార్ ఇన్‌చార్జ్, భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి చేసిన డిమాండ్‌కు మద్దతుగా ఎంపీ ఈటల రాజేందర్ కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవకు లేఖ పంపించారు.ఈ లేఖలో కె.లక్ష్మారెడ్డి విజ్ఞప్తి పత్రాన్ని జతపరుస్తూ, ఈ విషయంపై సానుభూతితో కూడిన తక్షణ పరిశీలన చేయవలసిందిగా కోరారు. అంతకుముందే, కొత్తకాపు లక్ష్మారెడ్డి తరఫున, అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ (ఏబీకేఎంఎస్) తరఫున కూడా ఇదే అంశంపై అధికారిక అభ్యర్థన లేఖలు పంపబడినట్లు మంత్రికి తెలియజేశారు.ప్రస్తుతం పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఒడిశా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లోని కోల్ ఇండియాకి చెందిన 8 అనుబంధ సంస్థలలో, అలాగే తెలంగాణలోని సింగరేణిలో లక్షలాది మంది కార్మికులు పనిచేస్తున్నారు. ఉద్యోగుల బదిలీలు, కుటుంబ సభ్యుల రాకపోకలు, పండుగలు, అత్యవసర పరిస్థితులు వంటి సందర్భాల్లో ఈ రైలు పొడిగింపు వారికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.లక్ష్మారెడ్డి విజ్ఞప్తి కోల్ బెల్ట్ ప్రాంత ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపమని భావిస్తూ, ఈ అభ్యర్థనను ఆమోదించి రైలును సికింద్రాబాద్ వరకు పొడిగించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు.త్వరలోనే ఈ రైలు పొడిగింపు సాకారమవుతుందనే ఆశతో, సింగరేణి కార్మికుల తరఫున లక్ష్మారెడ్డికి ఏబీకేఎంఎస్ కార్యదర్శి, వేజ్‌బోర్డు మెంబర్ పి.మాధవ నాయక్, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ నాయకులు టీఎస్ పవన్ కుమార్, యాదగిరి సత్తయ్య, అప్పాని శ్రీనివాస్, వై. సారంగపాణిలు కృతజ్ఞతలు తెలిపారు.




# మండలంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**చంద్రుగొండ ప్రభాతవార్త :**



చంద్రుగొండ మండల లో రక్షా బంధన్ వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. అక్కాచెల్లెళ్లు తమ సోదరులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ కట్టిన సోదరీమణులకు సోదరులు కానుకలు అందించారు. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల ప్రేమ బంధానికి చిహ్నం రక్షాబంధనం.. దీనినే రాఖీ అని కూడా అంటారు. శ్రావణ పౌర్ణమిన జరుపుకునే ఈ పండుగ సోదర ప్రేమకి సంకేతం. అక్క లేదా చెల్లెలు, సోదరుని చేతికి ఖిరాఖీఖి కట్టి, చల్లగా ఉండాలని మనసారా ఆశీర్వదిస్తారూ . తమ సుఖాన్నీ, సంతోషాన్నీ కోరుకునే సోదరిపై ఎనలేని ప్రేమ అన్నదమ్ముల ఉంటుంది. ఈ పండగ రూపంలో మరింతగా వ్యక్తపరిస్తే రక్షాబంధన్‌ను మండలంలో ఘనంగా జరుపుకున్నారు.

# అడవి తల్లి ఒడిలో.... ఘనంగా ఆదివాసి దినోత్సవ వేడుకలు

**- ప్రకృతిలో వనంలో... ఆదివాసి నృత్యాలు**

**ఆళ్లపల్లి 09 ఆగష్టు ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో ఆదివాసి దినోత్సవ వేడుకల శనివారం ఘనంగా నిర్వహించారు. పాయం రమేష్ అధ్యక్షతన ఆళ్లపల్లి బస్టాండ్ సెంటర్లో మాజీ ఎంపీపీ పడెగ సమ్మయ్య ఆదివాసి జెండాను ఆవిష్కరించారు ఆదివాసి గిరిజన నృత్యాలతో కొమ్ము డాన్స్ వారి సంప్రదాయాలతో ఆటపాటలతో వేషధారణతో కోలాటాలతో గిరిజన సొసైటీ నుండి ఆదివాసి ప్రాంగణం వరకు ర్యాలీ నిర్వహించారు . కొమరం భీమ్ చిత్రపటానికి మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి జెడ్పిటిసి కొమరం హనుమంతు పూలమాలలు వేసి జెండా ఆవిష్కరించారు.అనంతరం ఏఈడబ్ల్యు సి ఎ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ పోడియం బాలరాజు మాట్లాడుతూ పచ్చని పకృతి వడిలో అడవి తల్లిని నమ్ముకొని తరతరాలుగా కొండ కోనల మధ్యలో జీవనం సాగిస్తున్న అడవి బిడ్డలే ఆదివాసులు అని మన ఆదివాసి సంప్రదాయాలను మనం కాపాడుకోవాలని ఆదివాసి సంప్రదాయాలు మన హక్కులు కాపాడుకోవడం కోసం ఆదివాసులమంతా ఒకే తాటిపై ఉండాలని అన్నారు. ఆదివాసుల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రతిష్టంగా పనిచేయాలని మా ఆదివాసి సంప్రదాయాలును హక్కులను కాపాడుతూ ప్రపంచ నలుమూలల వరకు ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు.మన ఆదివాసి సంప్రదాయాలు మన కుటుంబీకులు ఈ ప్రస్తుత కాలంలో ఉన్న యువతి యువకులకు మన సాంప్రదాయాలు హక్కులు అవగాహన కల్పించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో తెల్లం వెంకటేశ్వర్లు కొర్స జై జై రాంబాబు భద్రాద్రి జిల్లా కార్యదర్శి జోగా రాంబాబు మాజీ ప్రజాప్రతినిధులు పెనగట్ల పాపారావు లక్ష్మి సమ్మక్క నరసింహారావు సాంబశివరావు పాల్గొన్నారు.



## యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**- పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేష్ యాదవ్**

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 9 - ప్రభాతవార్త:

యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉమ్మళ్ళ మల్లేష్ యాదవ్ అన్నారు. ఈ నెల 2వ తేదీ నుండి 7వ తేదీ వరకు కేరళలో జరిగిన జాతీయ మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ పోటీలలో 4 బంగారు పథకాలు సాధించిన మల్లేష్ యాదవ్ ను పవర్ హౌస్ జిమ్ నిర్వాహకులు, కోచ్ షమీఉద్దీన్ శాలువ, పూలబొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా మల్లేష్ మాట్లాడుతూ... యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా సక్రమమైన మార్గంలో వెళ్తూ తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని,ప్రతీ రోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా



దృఢంగా,ఆరోగ్యంగా ఉంటారన్నారు.ఎందుకంటే దేశ భవిష్యత్తు యువతి, యువకుల పైనే ఆధారపడి ఉందని,యువత ఆరోగ్యంగా ఉంటేనే దేశం ఆరోగ్యంగా ఉన్నట్టు అని అన్నారు.షమీ ఉద్దీన్ కోచ్ నేషనల్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ నెగ్గడం,అదేవిధంగా ఎన్నో ఏళ్ళుగా తన శిక్షణలో వందలాది మంది యువతి,యువకులను రాష్ట్ర,జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దడంలో ఎనలేని కృషి ఉందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది యెర్రా కామేష్,వై.సుబ్రమణ్యం, ఎలక్ట్రికల్ ఏడి రవి,పాషా,లారెన్స్,పార్థు,అజయ్, తదితరులు పాల్గొన్నారు.




## మాజీ కౌన్సిలర్లకు రాఖీ కట్టిన మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 9 - ప్రభాతవార్త:



రాఖీ పండుగ పురస్కరించుకొని శనివారం కొత్తగూడెం మున్సిపల్ తాజా మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి మాజీ కౌన్సిలర్లకు రాఖీ కట్టి శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కోలాపూరి ధర్మరాజు, యూసఫ్, అంబుల వేణు, ప్రసాద్, తొగరు రాజశేఖర్, ఖాజా భక్ష్, బాబు జానీ, శామ్మీ, అమన్, షరీఫ్, ఆసిఫ్, హైమద్, మున్ను, షఫీ, కిరణ్, పూర్ణ చందర్ తదితరులు పాల్గొన్నారు.

## మెండు రాజమల్లుకు ఘనంగా సన్మానం...

కొత్తగూడెం లీగల్, ఆగస్టు 9 - ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపాలిటీ పరిధిలో ఉన్న బూడిద గడ్డ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గీతాంజలి స్కూల్‌లో మార్కండేయ పూజలు ఘనంగా చేయటం జరిగింది. ఈ పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సంఘం నేతలతో పాటు కొత్తగూడెం స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు దంపతులతో పాటు పసికంటి రవి దంపతులు కూడా హాజరయ పూజలో పాల్గొన్నారు, పూజ అయిన తర్వాత కొత్తగూడెం స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు దంపతులకు ఘనంగా పద్మశాలి సంఘం నేతలు పుష్పమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ కనుకుంట్ల కుమార్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుడిక్యాల సమ్మయ్య, మానవ హక్కుల రాష్ట్ర కార్యదర్శి పల్నాటి ప్రశాంత్, మామిడి కనక రాజయ్య, తుమ్మ నరసయ్య,



జాగిరపు మల్లేష్, రాపల్లి రాజమోళి, ఇంజపురి రాజేశ్వరరావు, దూడం సుధాకర్, పసుపునూటి ప్రభాకర్, తుమ్మ శ్రీనివాస్, ఇంజపూరి శివ, ఎస్. సుజాత, కొత్తగూడెం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఇమంది ఉదయ్, మాటేంటి అశోక్, కొండయ్య ,గుడ్ల. శ్రీనివాస్. సాహిరి రంజిత్, తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## ముఖ్యమంత్రి రేవంతన్న పాలన రాష్ట్ర ప్రజలకు శ్రీరామ“రక్ష“...

**- సీఎంకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన కొల్లి ఫౌండేషన్ అధ్యక్షురాలు కల్పనా చౌదరి..**

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 9 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సముచితమైన స్థానాన్ని కల్పిస్తూ న్యాయపరమైన సుభిక్ష పాలనను అందించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష అని కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పనా చౌదరి అన్నారు. అన్నాచెల్లెల సౌభ్రాత్వాన్ని చాటి చెప్పేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ఘనంగా మహిళలు జరుపుకుంటున్న రాఖీ పండుగను పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పన చౌదరి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో మహిళ సాధికారత కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు మహిళల పట్ల గౌరవాన్ని పెంచడమే కాకుండా మనోధర్యంగా అడుగు ముందుకు వేసి ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు. మహిళలకు అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు ముఖ్యమంత్రి సారధ్యంలో మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని అందుకే రాష్ట్రానికి శ్రీరామరక్ష పాలన అందిస్తూ ఆడపడుచులకు పెద్దన్నయ్యల సుస్థిరపాలనను అందిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో మళ్లీ అధికారంలోకి వచ్చి మహిళల అభీష్టం మేరకు తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుతూ మరింతగా అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టాలని ఆకాంక్షించారు రాష్ట్రంలో మహిళల పక్షాన శుభాకాంక్షలు తెలుపుతూ సంపూర్ణ ఆయురారోగ్యాలతో కలకాలం జీవించాలని కోరారు.

## ప్రేమానురాగాల పండగే రాఖీ...

**- సోదర భావానికి స్ఫూర్తి రక్షాబంధన్ కార్యక్రమం**

**- కోనేరు చిన్నికి రాఖీ కట్టిన సోదరి, కాంగ్రెస్ మహిళలు**

కొత్తగూడెం, ఆగస్టు 9 - ప్రభాతవార్త:



ప్రేమానురాగాల పండుగ రాఖీ పండుగ అని ఈ పర్వదినం సోదర భావానికి ప్రత్యేకగా నిలుస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ(చిన్ని ) పేర్కొన్నారు. మాజీ మంత్రి దివంగత కోనేరు నాగేశ్వరరావు తనయులుగా కోనేరు సత్యనారాయణ, కోనేరు పూర్ణచంద్రరావు లకు కోనేరు అభిమానులు, మహిళలు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలా ఉండగా కోనేరు చిన్ని సోదరి వల్లూరుపల్లి ఉషారాణి శనివారం ఆయన ఇంటికి వెళ్లి తన సోదరులు ఇరువురికి రాఖీలు కట్టి ఆశీర్వచనం పొందారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా వారి సోదరీమణి ఉషారాణి స్వయంగా కోనేరు చిన్ని ఇంటికి వెళ్ళగానే వారిలో సోదరభావం కనిపించింది. అంతేకాక బ్రహ్మకుమారీ సమస్త ఆధ్వర్యంలో పలువురు కార్యకర్తలు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని ఇంటికి వెళ్లి రాఖీలు కట్టి ఆశీర్వాదం తెలిపారు. అంతేగాక మాజీ కౌన్సిలర్ రావి మమత తో పాటు మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆయన ఇంటికి వెళ్లి రాఖీలు కట్టి ఆశీర్వచనం పొందారు. సందర్భంగా కోనేరు చిన్ని మాట్లాడుతూ... రక్షాబంధన్ పర్వదినం సోదరుభావానికి ప్రతీ కగా నిలుస్తుందని ప్రతి ఒక్కరిలో భావన ఉందన్నారు. రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రతి ఆడపడుచు తమ పుట్టింటికి వెళ్లి తమ అన్నదమ్ములకు రాఖీలు కట్టి ఆశీర్వచనాన్ని పొందే ఆనవాయితీని కొనసాగిస్తూనే ఉన్నారు.



## పొదెం ఆధ్వర్యంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవ వేడుకలు

చర్ల, ప్రభాతవార్త :



భద్రాచలం నియోజకవర్గం చర్ల మండలం వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా కేశ్వాపురం గ్రామ కూడలి వద్ద ఆదివాసీ జండాను ఆవిష్కరించి సభ నిర్వహించారు. అనంతరం చర్ల-రాళ్లగూడెం గ్రామంలో ఆదివాసీ పతకాన్ని ఆవిష్కరించారు. తరువాత



సుబ్బంపేట గ్రామంలో ఆదివాసీ పతకం ఆవిష్కరణతో పాటు కొమరం భీమ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మరియు ఆదివాసీ సమాజం ఘనస్వాగతం పలుకుతూ జై ఆదివాసీ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా పొదెం మాట్లాడుతూ .. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆదివాసీ సమాజానికి ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివాసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ముఖ్యంగా విద్య, వైద్యం మరియు ఇతర రంగాల్లో పురోగతి సాధించడం అవసరమని సూచించారు. మన హక్కులు మనం పోరాడి సాధించుకున్న చారిత్రాత్మక దినం ఇది కాబట్టి, ప్రతి ఒక్కరూ తమ హక్కులను వినియోగించుకొని, లభించే అవకాశాలను ఉపయోగించుకుని అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవ వేడుకలు

**-పాల్గొన్న పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్‌వో అశోక్**

**-వాడవాడలా ఆకుపచ్చ జెండాలతో ర్యాలీ చేసిన యువకులు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలు శనివారం దుమ్ముగూడెం మండలంలో పోలీసుల ఆధ్వర్యంలో దుమ్ముగూడెం హాస్పిటల్ గ్రౌండ్‌లో ఘనంగా జరిగాయి. పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్‌వో బీ.అశోక్ ముఖ్య అతిధిగా హాజరై ఆదివాసీ ప్రముఖులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి అనంతరం సీఐ మాట్లాడుతూ...ఆదివాసీ సమాజం మన దేశ సాంస్కృతిక వారసత్వంలో అమూల్యమైన భాగమని, వారి సంప్రదాయాలు, జీవన విధానం, పర్యావరణ సంరక్షణలో వారి పాత్ర అనన్యమైనదని కొనియాడారు. ఈ రోజు మనం వారి సామాజిక, ఆర్థిక,





మరియు రాజకీయ హక్కులను గౌరవించాలని, వారి అభివృద్ధికి కలిసి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ఆదివాసీ సమాజ ఐక్యతను మరియు వారి సమస్యలపై అవగాహనను పెంచడానికి ఒక వేదికగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెల్లం సీతమ్మ (భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్), కొమరం దామోదర్ రావు (ఆదివాసి ఐక్య కార్యచరణ కమిటీ అధ్యక్షులు), కుంజ శ్రీనివాసరావు (ఆదివాసి ఐక్య కార్యచరణ కమిటీ ఉపాధ్యక్షులు), కారం గాంధీ (టీచర్), సర్యం కోటేశ్వరరావు (గిరిజన సంఘ అధ్యక్షులు), సోయం కామరాజు (ఏవీఎస్పీ జిల్లా అధ్యక్షులు), రేసు లక్ష్మి (మాజీ ఎంపీపీ), కురస చిలకమ్మ (మాజీ జెడ్పిటిసి), బుఖారి నాగమణి (ఏవీఎస్పీ జిల్లా మహిళా అధ్యక్షురాలు), మర్మం చంద్రయ్య (సిపియం సీనియర్ నాయకుడు), తునికి కామేష్ (మాజీ ఎంపీటీసీ), కనితి రాముడు (టిఆర్ఎస్ మండల కన్వీనర్), అపక శేఖర్ (టీచర్), మరియు తెల్లం హరికృష్ణ పాల్గొన్నారు.

**-వాడవాడలా ఆకుపచ్చ జెండాలతో ర్యాలీ చేసిన యువకులు**

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని దుమ్ముగూడెం మండలంలోని యువత ద్విచక్రవాహనాలపై ర్యాలీ చేశారు. గ్రామగ్రామాన ఆకుపచ్చ జెండాలను కట్టి ఆదివాసీ యోధుల చిత్రపటాలకు, విగ్రహాలకు శ్రద్ధంజలి ఘటించారు. వారి ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు అంతరించిపోకుండా కలిసి కట్టుగా ఉండి భావి తరాలకు చాటి చెప్పాలని యూత్ నాయకులు యువతకు సందేహాన్ని ఇచ్చారు. ఈ ర్యాలీ మండలంలో పండుగ వాతావరణాన్ని తలపించింది.

# గిరిజనుల మధ్య చీలికలు తేవడం బాధాకరం

**-సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు గుగులోత్ రాంబాబు**

**-సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు**

**సారపాక, ప్రభాతవార్త :**

బూర్గంపాడు మండలంలోని సేవాలాల్ సేన కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా ప్రపంచ గిరిజన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి సేవాలాల్ సేన బూర్గంపాడు మండల అధ్యక్షులు గుగులోతు రాంబాబు నాయక్ పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... ప్రతి సంవత్సరం ప్రపంచ గిరిజన దినోత్సవాన్ని గిరిజన జాతిలో ఉన్న 33 తెగలు ఘనంగా జరుపుకునేవని, ఈసారి ఇందుకు భిన్నంగా భద్రాచలంలో ఐటిడిఏ పిఓ అధ్యక్షతన జరిగిన ప్రపంచ గిరిజన దినోత్సవంలో ఒకే తెగకు చెందిన వారితోనే జరపడం సేవాలాల్ సేన తీవ్రంగా ఖండిస్తుందని, ఓ ఐఏఎస్ అధికారి అయ్యి ఉండి గిరిజనుల మధ్య చీలికలు తేవడం బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనుల జేఏసీ నాయకులతో ముచ్చటించి, వారి ఆహార సంస్కృతి, సాంప్రదాయాలు తెలుసుకుని ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు నిర్వహించాల్సి ఉండగా




... శుక్రవారం ఐటిడిఏ ఏపీవో డేవిడ్‌రాజు ఏర్పాటు చేసిన ఆదివాసీ ఐక్యకార్యాచరణ సమితి సమావేశానికి లంబాడా నాయకులను ఆహ్వానించకపోవడం శోచనీయమన్నారు. సారపాక మేజర్ పంచాయతీలో ప్రత్యేక అధికారి అయి ఉండి ఏనాడు మా గిరిజన తండాలలో సందర్శించి మా సమస్యలు పరిష్కరించిన దాఖలాలు లేవని, ఇకముందు అయినా మా తండాలలో సందర్శించి సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. ఇకనైనా గిరిజనుల మధ్య చీలికలు చేయకుండా, వ్యత్యాహం చూపించకుండా, సోదర భావంతో మెలగే వాతావరణం కల్పించాలని కోరుతూ, ప్రతి సంవత్సరం లాగానే ఇకముందు ప్రతి సంవత్సరం కూడా ప్రపంచ గిరిజన దినోత్సవంలో లంబాడీ కూడా ఆహ్వానించా ల్సి ందిగా విన్నవించారు. అనంతరం మండల వ్యాప్తంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సురేష్ నాయక్, మండల యూత్ ప్రెసిడెంట్ తేజావత్ ప్రేమ్ కుమార్ నాయక్, సారపాక టౌన్ అధ్యక్షుడు అంగోత్ రఘునాయక్, టౌన్ ఉపాధ్యక్షులు గుగులోత్ శంకర్ నాయక్ ,సారాపాక టౌన్ యూత్ అధ్యక్షులు భూక్య వినోద్ నాయక్ ,సారాపాక టౌన్ యూత్ఉపాధ్యక్షులు గుగులోత్ గణేష్, టౌన్ ప్రధాన కార్యదర్శి బాదావత్ నాగరాజు నాయక్, టౌన్ కార్యదర్శి భానోత్ రంగా నాయక్ ,టౌన్ ప్రచార కార్యదర్శి లకావత్ హరిలాల్ నాయక్,యూత్ భూక్యా కిషోర్ నాయక్,సేవలాల్ సేన సలహాదారులు అజ్మీర రాంజీ నాయక్, ధరావత్ రాములు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి హక్కులను ప్రతి ఆదివాసి సద్వినియోగం చేసుకోవాలి

**-మాజీ జెడ్పీటీసీ బట్ట విజయ్ గాంధీ**

**బూర్గంపహాడ్, ఆగస్టు 10, ప్రభాత వార్త:**

ఆదివాసి హక్కులను ప్రతి ఆదివాసి సద్వినియోగం చేసుకోవాలని మాజీ జెడ్పీటీసీ బట్ట విజయ్ గాంధీ పిలుపునిచ్చారు. ఆదివాసి మండల అధ్యక్షులు తాటి సత్యనారాయణ అధ్యక్షతన శని వారం ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా ప్రతీ ఆదివాసీ గ్రామ పంచాయతీ లో ఉదయం 8 గంటలకు ఆకుపచ్చని జెండా ఎగురవేశారు. కృష్ణ సాగర్ పంచాయతీలో మొదటిగా ఆదివాసీ జెండా ఎగురవేశారు. అనంతరం భద్రాచలం క్రాస్ రోడ్ నుండి ఉదయం 9 గంటలకు పెద్ద ఎత్తున భారీ బైక్ ర్యాలీ గా బయలుదేరి ఉప్పు సాక పంచాయతీ లో నూతనంగా నిర్మించి నఆదివాసీ హక్కుల పోరాట యోధులు కొమరం భీమ్ విగ్రహా ప్రారంభోత్సవం చేసి పులమాలలు వేసి ఘనంగా నివాలులు అర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ మహానీయుల సేవలుమరువలేనివి ఆయన తెలిపారు. ఆదివాసిగా తమ హక్కులను కాపాడటం బాధ్యతగా భావించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాటి సహదేవుడు,కనితి దేవప్రసాద్ పోడియం సాంబ,తాటి వెంకటేశ్వర్ల మాజీ సర్పంచ్ కొడెం వెంకటేశ్వర్లు వేపలగడ్డ సర్పంచ్ మాజీ కుంజ చిన్నబ్బాయి,నకిరేపేట మాజీ సర్పంచ్ చర్ప వెంకటేశ్వర్లు, ఉప్పు సాక పంచాయతీ మాజీ సర్పంచ్ పాయం వెంకటేశ్వర్లు ఇరవెండి మాజీ సర్పంచ్ సరియెం శ్రీలక్ష్మి, కృష్ణమూర్తి, ముసలమడుగు మాజీ సర్పంచ్ కురసం వెంకటరమణ, వెంకన్న, మాజీ మార్కెట్ చైర్మన్ ముత్యాలమ్మ , తెలంగాణా ఉద్యమ నాయకులు పోడియం నరేంద్ర ఆదివాసి జేఏసీ కమిటీ గనిబోయిన సింపిరయ్య ఉపాధ్యాయుల బట్ట హరికృష్ణ ఫిజికల్ డైరెక్టర్, వరుస వసంతరావు,ఐ టి సి ఉద్యోగులు సున్నం భీమరాజు, సున్నం మోహన్ రావు, మహిళలు, పెద్దలు, యువకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.








# సీఆర్‌పీఎఫ్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

రాఖీ పౌర్ణమి సందర్భంగా శనివారం లయన్స్ క్లబ్ భద్రాచలం అధ్యక్షురాలు కమల రాజశేఖర్ ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో సీఆర్పీఎఫ్ క్యాంప్ అధికారులకు, సిబ్బందికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. అందరికీ మిఠాయిలు పంచారు. అధికారులు సిబ్బంది వారి యొక్క ఆనందాలను సంతోషాలను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా లయన్ అధ్యక్షురాలు కమల రాజశేఖర్‌కు మెమొంటో ఇచ్చి బొకేతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పద్మ జగదీష్, సులోచన రంగారెడ్డి, అన్నపూర్ణ, రేణుక, ప్రధాన కార్యదర్శి సిద్ధారెడ్డి, అనుగోజు నరసింహచారి, ఖలీల్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు సుస్థిర వ్యవసాయం, అంతర్ పంటలపై అవగాహన

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

ఐటీసీ -ఎమ్మెస్కె బంగారు భవిష్యత్తు వారి ఆర్థిక సహకారంతో మైరాడ స్వచ్ఛంద సంస్థ దుమ్ముగూడెం మండలంలో బట్టీగూడెం గ్రామంలో సుస్థిర వ్యవసాయంపై, అంతర్ పంటల పైన రైతులకు అవగాహన కల్పించారు. అతి తక్కువ ఖర్చు ఎక్కువ దిగుబడి వచ్చేలా పంటలు పండించాలని రైతులకు ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేయాలని ఒకే పంట కాకుండా పంటలను మార్పులు తీసుకురావాలని, అలా చేయడంలో రైతు అభివృద్ధి చెందుతాడని మైరాడా కమ్యూనిటీ ఆర్గనైజర్ ఎం.రాజు వివరించారు. జామాయిల్ వేసుకోవడం వలన మధ్యలో అంతర్ పంటలు వేసుకొని రైతు అభివృద్ధి చెందాలని అవగాహన కల్పించారు. అనంతరం మైరాడ సంస్థ రైతులకు పొడి దుక్కిలో సీడ్ డీలరు ఉపయోగించుకొని ఒక ఎకరానికి 8 కేజీలు విత్తనాలు పట్టడం జరుగుతుందని, అలాగే దమ్ములో డ్రమ్స్ ఉపయోగించి ఎకరానికి 8 కేజీల విత్తనాలు పడతాయని, రైతులకు ఒక ఎకరానికి వచ్చి రూ.8 వేల నుండి రూ.12,000 వేల ఖర్చు తగ్గుతుందని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏబిసి లీడర్ మడకం లక్ష్మి, మాజీ సర్పంచ్ సీతారాములు, రైతులు పాల్గొన్నారు.



# భద్రాచలంలో ఘనంగా రక్షా బంధన్ వేడుకలు

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణ వ్యాప్తంగా రక్షా బంధన్ వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. అక్కాచెల్లెళ్లు తమ సోదరులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ కొనుగోళ్లకు వచ్చిన మహిళలతో దుకాణ సముదాయాల్లో సందడి నెలకొంది. అన్న చెల్లెల్లు ,అక్క తమ్ముడు రాఖీలు కట్టి మిఠాయిలు పంచుకున్నారు. సోదర, సోదరీమణుల మధ్య అనుబంధాన్ని రాఖి పౌర్ణమి పండుగ గుర్తు చేస్తుందని,రాఖీ అంటే రక్షణ అని అర్థంతో సోదరి తన సోదరుడికి రాఖీ కడుతుండటం పండుగ విశిష్టతగా, సోదరికి సోదరుడు జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఎల్లవేళలా అండగా, రక్షణగా ఉండాలని ఆకాంక్షిస్తూ రాఖీ పండగను ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

ఖమ్మం కల్చరల్ ఆగస్టు9 ప్రభాతవార్త:





అన్నాచెల్లెలి, అక్కాతమ్ముడి అప్యాయతకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలు శనివారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది శ్రావణ పౌర్ణమినాడు రాఖీ పండుగను జరుపుకుంటారు. చెల్లెళ్లు, అక్కలు వారి సోదరులకు రాఖీ కట్టేందుకు, వారితో రాఖీ కట్టించుకునేందుకు సోదరులు వివిధ ప్రాంతాల నుండి నగరానికి చేరుకున్నారు. రైళ్ళు, బస్సు, ఆటోలలో మహిళల సంఖ్య అధికంగా కనిపించింది. అన్నదమ్ములపై ఉన్న అనురాగం, ప్రేమను చూపించడానికి.. చెల్లెలు, అక్కలు సోదరులకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. నగరంలో బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో . జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా జడ్జ్ రాజగోపాల్ కు రాఖీలు కట్టినఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీలు అరుణ, గీత, రమాదేవి, పాల్గొన్నారు. వివిధ పార్టీల మహిళలు కార్పొరేటర్లు తమ తమ నాయకులకు రాఖీలు కట్టి తమ సోదర భావాన్ని చాటుకున్నారు. సోదరిమణుల రాక తో తమ గృహాలలో పండుగా వాతావరణం నెలకొంది. వారికి చిరుకానుకలు అందజేసి అప్యాయతను కనపర్చారు. నగరంలోని పాఠశాలలో చిన్నారులు రక్షాబంధన్ వేడుకలను జరుపుకున్నారు.

# గిరిజన సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవ వేడుకలు

ఖమ్మం కల్చరల్ ఆగస్టు 9 ప్రభాతవార్త :





ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్స వం సందర్భంగా గిరిజన సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఖమ్మం సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియం దగ్గర నుండి గిరిజన భవనం వరకు బంజారా సాంప్రదాయాలతో , డిజె సౌండ్ తో , బంజారా నృత్య ప్రదర్శన చేసుకుంటూ భారీ ర్యాలీని నిర్వహించారు . గిరిజన భవనంలో ఐటీడీఏ ఏర్పాటు చేసిన సభలో డిడి విజయలక్ష్మి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి మహనీయుల చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాలులు అర్పించారు . ఈ సందర్భంగా సేవాలాల్ సేన జాతీయ నాయకులు బానోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పాలకుల తీరు ఉందని దీనికి రేవంత్ సర్కారే నిదర్శనం అన్నారు . తెల్ల వెంకట్రావు సుప్రీం కోర్టులో కేసు వేయించారని , లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వకుండా అడ్డుపడుతూ అలాగే పోడు భూమి పట్టాలు ఇవ్వకుండా మైదానం ప్రాంతంలో గిరిజనులకు ఐటీడీఏలు ఏర్పాటు చేయకుండా, తమ పంచాయతీ ఎన్నికలు జరపకుండా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏబిఎస్ఎస్ అధ్యక్షులు ధరావత్ రామ్మూర్తి, గిరిజన సమైక్య అధ్యక్షులు ఏ రామ్మూర్తి, ఎల్హెచ్పిఎస్ నాయకులు బిక్షపతి రాథోడ్, టిటిఎఫ్ అధ్యక్షులు మంగ్య నాయక్, శోభన్ నాయక్, రాంబాబు నాయక్, హరి నాయక్, జగన్, బోడ రమేష్, కిషన్ నాయక్, రవి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# సమాచారం వజ్రాయుధం

- సమాచారం అడిగే హక్కు ప్రతి ఒక్కరికి ఉంది
- సమాచారాన్ని దుర్వినియోగం చేయటం నేరం
- సమాచార హక్కు చట్టం కమిషనర్ పివి శ్రీనివాస్

ఖమ్మం ఆగస్టు 9, ప్రభాతవార్త:



సమాచారం అనేది వజ్రాయుధమని, అవసరమైన సమాచారాన్ని సేకరించి హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ పివి శ్రీనివాస్ అన్నారు. ఖమ్మంలోని ఐఎంఏ హాల్లో శనివారం ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టం అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సమాచార హక్కు అనేది దుర్వినియోగం చేయటం కోసం కాదని, దీనిని అడ్డుపెట్టుకొని కొంతమంది డబ్బుకు ప్రలోభాలకు గురిచేస్తూ అడ్డదారులు ఎంచుకోవడం మంచిది కాదని హెచ్చరించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005 అనుగుణంగా సమాచారం కోరిన వారికి సకాలంలో సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత అప్పిలేట్ అధికారిపై ఉందన్నారు.వ్యక్తిగత సమాచారాన్ని సైతం సంబంధిత వ్యక్తికి నోటీసులు జారీ చేసి పది రోజుల్లోగా సమాచారాన్ని ఇవ్వాలా లేదా అనేది ఆ నోటీసు ద్వారా తెలియపరచవచ్చని, ఇవ్వాల్సిన అవసరం లేదని ఆ వ్యక్తి చెప్పినా కూడా సంబంధిత అధికారులు తమ పరిధిలో తప్పకుండా ఆయా సమాచారాన్ని నిబంధనలకు లోబడి ఇవ్వాల్సి ఉంటుంది అన్నారు. సమాచారం కోరే వ్యక్తి దాని సంబంధించిన నిబంధనలు తెలిసి ఉండాలని ఆర్టిఐ యాక్ట్ ప్రతి ఒక్కరు తెలుసుకొని సంబంధిత సమాచారాన్ని పొందవచ్చు అని అన్నారు. దుర్వినియోగం చేసే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు కంభంపాటి నారాయణరావు, జగదీష్, న్యాయవాది తిరుమల రావు, ప్రముఖ వైద్యులు గోంగూర వెంకటేశ్వర్లు, డాక్టర్ సుబ్బారావు, శ్రీనివాస్ ,టి యు డబ్ల్యూ జె టి జె ఎఫ్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, పలువురు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొదమసింహంకు సన్మానం...

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 9 - ప్రభాతవార్త:



కొవ్వూరు రైల్వే సాధన కమిటీ అధ్యక్షుడు కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి అభివృద్ధికి కారకుడైన కొదమ సింహం పాండురంగచార్యులు జన్మదినం పురస్కరించుకొని స్థానిక యువత గిరిజన యువత సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భరత్, పవన్, కళ్యాణ్, ధర్మ, చేతన్, సతీష్, గణేష్ హాతిరామ్ హేరామణి సుమన్ ఉదయ్ రాజు మొదట్లో వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కొవ్వూరు రైల్వే లైన్ పనిలో మొదలవుతున్నాయని 21 500 కోట్లు ఆంధ్రాలో ల్యాండ్ ఎక్విసన్ పండ్లు మొదలైన అని తెలియపరిచారు మరియు కొత్తగూడెం నుండి విజయవాడకు అనగా బూరుగూడెం నుండి కొండపల్లి వరకు 70 కిలోమీటర్లు సర్వే జరిగిందని పూర్తయితే విజయవాడ పోవడానికి కూడా సులభం అవుతుందని అందుకు ఆంధ్ర బిజెపి అధ్యక్షుడు మాధవ్ని కలవబోతున్నామని తెలియపరిచారు




# నాటకం నా తల్లి

- ప్రముఖ సినీ నటులు తనికెళ్ల భరణి



ఖమ్మం కల్చరల్ ఆగస్టు 9 ప్రభాతవార్త:

నాటకం తల్లి లాంటిదని ప్రముఖ సినీ నటులు తనికెళ్ల భరణి అన్నారు.ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు మూడవ రోజు జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఖమ్మం రావడమంటే నా తల్లి గారింటికి వచ్చినట్టు సంతోషంగా వస్తానన్నారు.నాటకాన్ని బతికిస్తున్న (నా తల్లి) మన వెన్నెల కు రావడం నాకు సంతోషంగా ఉందని అన్నారు. నన్ను ఎంతో ఆత్మీయంగా ఆహ్వానిస్తున్న వెన్నెల బృందానికి అభినందనలు. తెలిపారు. ఆదరిస్తున్న కళా పోషకులు కళాభిమానులు ప్రేక్షకుల అందరినీ అభినందించారు. వెన్నెల ఇలాగే విరాజిల్లాలని ఆకాంక్షించారు. నాటకాలు వేసి ఈ స్థలం, తనికెళ్ళ తో తెలియని అనుబంధం ఈ ప్రాంతం మీద ఉందన్నారు. విశిష్ట అతిథి ప్రముఖ సినీ దర్శకులు దశరథ్ మాట్లాడుతూ నా ఖమ్మం జిల్లా పేరును దశ దిశల చాటుతున్న వెన్నెల కార్యక్రమ నిర్వహణ చేస్తున్న మూడు సంస్థల పెద్దలు మా కుమారస్వకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేముల సదానందం అధ్యక్షత వహించగా డివైస్ చౌదరి అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి నగర మేయర్ పూనుకోలు నీరజ నాగపర్తి రవి నిలుపుల విజేత కురవెల్లి ప్రవీణ్ కుమార్ కిలార్ రామకృష్ణ కర్నాటి కృష్ణ దేవేంద్ర మోటమర్రి జగన్నాథం ఎస్ కుమార్, కాళ్ల పాపారావు తదితరులు పాల్గొన్నారు. ఒక కళాకారుడు కన్నబోయిన అంజయ్య నెల వెన్నెల పురస్కార నందించి ఘనంగా సత్కరించారు.తొలుత నెల నెల వెన్నెల ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు మూడవరోజు ప్రారంభ సూచకంగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం తో లాంచనంగా ప్రారంభమైంది. డాక్టర్ వేల్పుల విజేత మొదటగా జ్యోతి వెలిగించి ప్రారంభించారు అన్నా బత్తుల సుబ్రమణ్య కుమార్ డాక్టర్ మోటమర్రి జగన్మోహనావు కె దేవేంద్ర, చీఫ్ పాట్రన్స్ డాక్టర్ నాగబత్తిని రవి కురువెళ్ల ప్రవీణ్ కుమార్, ప్రజానాట్యమండలి జగన్, వేముల సదానంద్ తదితరులు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్నారు. నాటక పోటీల్లో న్యూ స్టార్ట్ మోడరన్ థియేటర్ ఆర్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ విజయవాడ వారు సమర్పించు ఐ హేట్ ఇండియా నాటిక అరవింద ఆర్ట్స్ తాడేపల్లి విడాకులు కావాలి నాటిక మిత్ర క్రియేషన్ హైదరాబాద్ వారు సమర్పించు ఇది రహదారి కాదు నాటిక అద్భుతంగా ప్రదర్శించారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివాసి దినోత్సవ వేడుకలు



**కరకగూడెం, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ప్రపంచ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, గిరిజన ఉద్యమ నాయకులు కొమరం భీం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి వీరాపురం రోడ్ వద్ద ఉన్న గిరిజన ఉద్యమ నాయకులు కొమరం భీం విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడుతూ.. ఆదివాసుల హక్కులు భాష భూమి పరిరక్షణపై అవగాహన కల్పించడమే ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఆదివాసుల చరిత్ర సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ అవసరాలని వివరించారు. ఆదివాసుల ఆర్థిక సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం గిరిజనులకు ఎల్లప్పుడు అండగా ఉండి వారి అభివృద్ధికి కృషి చేస్తుందని తెలియజేశారు. మరొకసారి గిరిజనులందరికి ప్రపంచ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాయకులు పోలేబోయిన తిరుపతయ్య, మాజీ ఎంపీటీసీ బిజ్జా రామనాథం, మాజీ సర్పంచ్ కొమరం కాంతారావు, మాజీ ఉపసర్పంచ్ కోరం వెంకటేశ్వర్లు, మండల నాయకులు బరపాటి వెంకన్న, పూజారి వెంకన్న, కోరగట్ల విశ్వనాథం, వాసిరెడ్డి రాజేందర్, పడిగా అశోక్, సిద్ధబోయిన శ్రీకాంత్, వగలబోయిన శ్రీను, శ్రీనివాస రావు ,కుంచం వీరన్న, మహిళా నాయకురాల్లు పోలేబోయిన సుజాత ,అశ్రపునిస కార్యకర్తలు ,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయంగా రక్షాబంధన్

**- ఆనందోత్సవాల నడుమ రాఖీపౌర్ణమి**







**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 09 :**

మణుగూరు మండలంలో రాఖీపౌర్ణమి పండుగను ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. అత్యంత ఆత్మీయంగా అన్నాచెల్లెల అనుబంధానికి ప్రత్యేకమైన రక్షాబంధన్‌ను ఎంతో ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. సుదూరప్రాంతాల నుంచి సోదరిలు వచ్చి సోదరులకు రాఖీలు కట్టి తమ ఆప్యాయత, ప్రేమానురాగాలను తెలిపారు. అన్నలకు చెల్లెల్లు రాఖీలు కట్టి ఆశీస్సులు అందుకున్నారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు మణుగూరులో తన సోదరీమణులతో పార్టీ మహిళా కార్యకర్తలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

## జాతి అభ్యున్నతికి ఐక్యంగా పోరాడాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**- మణుగూరులో బైక్‌ర్యాలీ**



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 09 :**

ఆదివాసి జాతి అభ్యున్నతికి ఐక్యంగా పోరాడాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండలం పీవీ కాలనీ క్రాస్ రోడ్డు హనుమాన్ టెంపుల్ వద్ద ఆదివాసీ జెండా ఎగురవేసి కొమరంభీమ్ విగ్రహానికి పూలమాల వేసి దిచక్రవాహనాలపై ర్యాలీగా అంబేద్కర్ సెంటర్‌కు చేరుకొని కొమరంభీమ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆదివాసీ జేఏసీ సంఘాలతో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 1994లో ఐక్యరాజ్యసమితి ఆగస్టు 9వ తేదీని ప్రపంచ ఆదివాసీ దినోత్సవంగా ప్రకటించిందన్నారు. ఆదివాసీల పోరాట యోధుడు కొమురం భీం అని ఆయన ఆశయాల కోసం ఆదివాసీ సంఘాల నాయకులు, విద్యావంతులు, ఉద్యోగులు సమైక్యంగా పోరాడాలన్నారు. హక్కులను ఐక్యంగా రక్షించుకోవాలన్నారు. రాష్ట్రప్రభుత్వం ఆదివాసీల అభ్యున్నతికోసం ఎంతో కృషిచేస్తుందని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఆదివాసీల హక్కులు కాపాడడంలో ముందుంటుందన్నారు. తొలుత అందరికీ ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.కృష్ణంరాజు, కార్యదర్శి ఎస్.గట్టయ్య, మండల మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, శ్రీనీలకంఠేశ్వరస్వామి ఆలయ చైర్మన్ కూచిపూడి బాబు, మండల, పట్టణ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**కరకగూడెం, ప్రభాతవార్త:**



మండల వ్యాప్తంగా రక్షా బంధన్ వేడుకలు శనివారం ఘనంగా జ ర ు ప ు క ు న్నా ర ు. అక్కాచెల్లెళ్లు తమ సోదరులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ కొనుగోళ్లకు వచ్చిన మహిళలతో దుకాణాలలో సందడి నెలకొంది. అన్న చెల్లెల్లు ,అక్క తమ్ముడు రాఖీలు కట్టి మిఠాయిలు పంచుకున్నారు. సోదర, సోదరీమణుల మధ్య అనుబంధాన్ని రాఖి పౌర్ణమి పండుగ గుర్తు చేస్తుందని, రాఖీ అంటే రక్షణ అని అర్థంతో సోదరి తన సోదరుడికి రాఖీ కడుతుండటం పండుగ విశిష్టతగా, సోదరికి సోదరుడు జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఎల్లవేళలా అండగా, రక్షణగా ఉండాలని ఆకాంక్షిస్తూ రాఖీ పండగను ఘనంగా నిర్వహించారు.

## ఆదివాసీలు అన్నిరంగాల్లో ముందుండేలా చూడడమే పోలీసుల లక్ష్యం

**- మణుగూరు డీఎస్పీ రవీంద్రారెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 09 ః**



మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసీలను అన్నిరంగాల్లో ముందుండేలా చూడడమే పోలీస్‌ల ప్రధానలక్ష్యమని మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి అన్నారు. ఆయన శనివారం మణుగూరు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో నివసించే ఆదివాసీ ప్రజల కోసం రాష్ట్రప్రభుత్వం తరుపున పోలీస్‌శాఖ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలు ఏర్పాటుచేయడంతోపాటు స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటుచేయడం, వాలీబాల్‌కిట్లు అందజేయడం జరుగుతుందన్నారు. ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అవసరమైన శిక్షణా తరగతులు కూడా ఏర్పాటుచేయడం, ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాలకు అండగా ఉంటూ వారి సంక్షేమం, అభివృద్ధి కోసం పోలీస్‌శాఖ నిరంతరం కృషిచేస్తుందని ఆయన తెలిపారు. తొలుత ఆదివాసీ సంఘాల నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించి ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు, ఏడూళ్లబయ్యారం, అశ్వాపురం సీఐలు పాటి నాగబాబు, వెంకటేశ్వర్లు, అశోక్‌రెడ్డి, ఆదివాసీ సంఘాల నాయకులు వట్టం నారాయణదొర, రామారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు

**అశ్వాపురం (ప్రభాతవార్త) :**



ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను అశ్వాపురం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆదివాసి జేఏసి ఆధ్వర్యంలో జాక్ అధ్యక్షుడు కల్లూరి నరసింహారావు, ఉపాధ్యక్షులు తోకల చంద్రశేఖర్ నేతృత్వం లో చింతిర్యాల క్రాస్ రోడ్డు వద్ద జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆదివాసీ సాంప్రదాయ నృత్యాలతో ప్రధాన వీధుల్లో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు అశ్వాపురం సిఐ జి.అశోక్ రెడ్డి ఈ ర్యాలీలో పాల్గొన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆఫీసు వద్ద ఆదివాసి నాయకుడు కొమరం భీం చిత్రపటానికి నివాళులు అర్పించి వారి సేవలను కొనియాడారు. ఆదివాసి దినోత్సవాన్ని నిర్వహించారు. తెలంగాణా గిరిజన సంఘం పాయం నరసింహారావు ఆధ్వర్యంలో కుమ్మరిగుడెం గ్రామంలో జెండాను ఎగురవేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఆదివాసి జేఏసీ నాయకులు, సప్క నరేష్, పోలీస్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**పినపాక, ప్రభాతవార్త, ఆగస్టు 9:**

మండల వ్యాప్తంగా రక్షా బంధన్ వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. అక్కాచెల్లెళ్లు తమ సోదరులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ కొనుగోళ్లకు వచ్చిన మహిళలతో దుకాణాలలో సందడి నెలకొంది. అన్నతమ్ముడు, అక్కచెల్లెల్లు రాఖీలు కట్టి మిఠాయిలు పంచుకున్నారు. సోదర, సోదరీమణుల మధ్య అనుబంధాన్ని రాఖి పౌర్ణమి పండుగ గుర్తు చేస్తుందని, రాఖీ అంటే రక్షణ అని అర్థంతో సోదరి తన సోదరుడికి రాఖీ కడుతుండటం పండుగ విశిష్టత. సోదరికి సోదరుడు జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఎల్లవేళలా అండగా, రక్షణగా ఉండాలనే ఆకాంక్షిస్తూ రాఖీ పండగను ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా రక్షా బంధన్ వేడుకలు

**అశ్వాపురం(ప్రభాతవార్త):**



మండలంలో ఘనంగా రక్షా బంధన్ వేడుకల ను ప్రజలు కుల, మత వర్గ విభేదాలకు తావు లేకుండా ఆనందంగా జరుపుకున్నారు. అన్నాచెల్లెళ్ల, అక్కా తమ్ముళ్ళ అనుబంధానికి ప్రతీక, ప్రేమానురాగాలకు రక్షా బంధన్ వేడుకలు నిదర్శనమని పలువురు ప్రముఖులు అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తుళ్లూరు బ్రహ్మయ్య, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, ముత్తినేని సుజాత, కాంగ్రెస్ మండల అధ్యకులు ఓరుగంటి భిక్షమయ్య, నాయకులు గాదె కేశవరెడ్డి, బి ఆర్ ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కోడి అమరేందర్ ,మర్రి మల్లారెడ్డి పలువురు మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియచేశారు. రాఖీ పండగ సందర్భంగా మండలంలోని ప్రధాన కూడళ్లలో ప్రయాణికులు బస్సులు సరిపోక గంటల తరబడి వేచి ఉండి ప్రయాణించారు.

## మండల కేంద్రంలో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

గుండాల ఆగస్టు 9 ప్రభాతవార్త:



ప్రపంచ ఆదివాసి దినోత్సవం మండల కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు పూనేం రమణ బాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఉన్న కొమరం భీం విగ్రహానికి పూలమాలవేసి జెండా ఆవిష్కరించిన అనంతరం మండల కేంద్రంలో ప్రధాన రహదారి గుండా శనివారం భారీ ర్యాలీ నిర్వహించి జవ్వాజి లక్ష్మీనారాయణ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసిసంఘాల నాయకులు ఏ.ఐ.టి.ఎఫ్ జాతీయ అధ్యక్షులు ముక్తి సత్యం, (సి.పి.ఐ) ఎం.ల్ ప్రజాపంథా మాస్ లైన్ గుండాల మండల అధ్యక్షులు కొమరం శాంతయ్య గుండాల సీ.ఐ ఎల్. రవీందర్, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి కోడెం వెంకటేశ్వర్లు, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి పూనేం శ్రీనివాస్, ఏవీఎస్పీ జిల్లా నాయకులు చంద్రయ్య, ఇల్లందు మాజీ శాసన సభ్యులు గుమ్మడి నరసయ్య, తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడెం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ ఆదివాసీల ఐక్యతతోనే హక్కులు, చట్టాలు సంక్షేమ పథకాలు, అమలు సాధ్యమని ఏజెన్సీ చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలని, ప్రపంచంలో ఆదివాసీలపై ఏదో ఒక మూలన ప్రభుత్వం చేస్తున్న దాడులను ఖండించాలంటే ఆదివాసిలంతా ఐక్యంగా పోరాటం చేయాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు, ఆదివాసి సంక్షేమ పరిషత్ వర్కింగ్ ప్రెసిడెంట్ పూనేం వసంత్, తుడుం దెబ్బ మండల అధ్యక్షులు చింత వెంకటేశ్వర్లు, సి.పి.ఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు గడ్డం లాలయ్య, పూనేం లక్ష్మయ్య, జబ్బ సుదర్శన్, గోగ్గేల సుధాకర్ పెండకట్ల. మహేందర్, తదితరులు, స్థానిక నాయకులు, ఆదివాసీ సంఘ నాయకులు ప్రజాప్రతినిధులు గుండాల మండల ఆశవర్కర్లు ఆదివాసి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

ఇల్లందు టౌన్, ఆగస్టు 9, ప్రభాతవార్త:



ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వద్ద గల కొమరం భీం విగ్రహానికి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు భూక్య సంజీవ్ నాయక్ లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తను నమ్మిన సిద్ధాంతాల కోసం, తన జాతీ కోసం దోపిడీ, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలను అర్పించిన ఘనత కొమురం భీమ్ కే దక్కుతుందన్నారు. జల్‌జంగిల్‌జమీన్ నినాదానికి ప్రతీకగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్. రంగనాథ్, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు జాఫర్ హుస్సేన్, నాయకులు అబ్దుల్ నబి, పరుచూరి వెంకటేశ్వర్లు, వసంత్, జబ్బార్, ఎర్రబెల్లి కృష్ణయ్య, పాలడుగు రాజశేఖర్, మునిగంటి శివ, లలిత్ కుమార్ పాసి, ఇమ్రాన్, రాచపల్లి శ్రీను, తుంగపల్లి మహేష్, చిన్నారి, ఉపేందర్, పరికిపల్లి రవి, గడ్డి శ్రీనివాస్, బజారు సత్యనారాయణ, ఈదుల ముత్తయ్య, డేరంగుల పోశం, కిషన్ పాసి, జనార్ధన్ రెడ్డి, బొప్పి భాగ్య, రాజ్ కుమార్, రాంలాల్ పాసి, నారాయణమ్మ, మదర్ బి, మోనిక తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసుల పరిస్థితి దుర్భరం

ఇల్లందు అర్బన్, ఆగస్టు 9, ప్రభాతవార్త:




ప్రపంచంలోనే సమాజంలో ఆదివాసుల పరిస్థితి దుర్భరంగా ఉందని ఆదివాసి జెఏసి జిల్లా నాయకులు పెండేకట్ల యాకయ్య దొర, తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణ లక్ష్మయ్య లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక కొత్త బస్టాండ్ వద్ద గల కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీలు పూర్తిగా విద్య, వైద్యం సదుపాయం అందుబాటులో లేక ఎంతోమంది నిరాశ్రయులు అవుతున్నారన్నారు. ప్రదానంగా ఆదివాసీలు పోడుభూముల సమస్యను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొమరంభీమ్ పెద్ద విగ్రహం, మ్యూజియం, గ్రంథాలయం ఏర్పాటు చేయాలని, ఐఏఎస్, ఐపిఎస్ చదువుల కోసం జిల్లా కేంద్రాలలో స్టడీ సెంటర్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో పూర్తిగా విద్యా, వైద్యం అందుబాటులో లేక సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేక ఎంతోమంది మృత్యువాత పడుతున్నారని తెలిపారు. చదువుకునే ఆర్థిక స్తోమత లేక చదువుకోలేని పరిస్థితిలో చదువు నిష్పత్తి పడిపోతుందన్నారు. వైద్యం అందని పరిస్థితిలో గర్భిణీ స్త్రీలకు కూడా ఎటువంటి రహదారి సౌకర్యం లేక చప్టలలో తీసుకొని, కాడే కట్టుకొని పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసులు 2005కు ముందు సాగు చేసుకుంటున్న పోడు భూములను ఫారెస్ట్ అధికారులు లాక్కొని ట్రెంచ్ కొట్టి ఆదివాసులకు భూములు మీద హక్కు లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. పోడు వ్యవసాయంపై ఆధారపడిన ఆదివాసులకు ఒక్కొక్కరికి 5 ఎకరాలు పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ ఏటిఎఫ్ ప్రధాన కార్యదర్శి కబ్బాకుల రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్తి భాస్కర్, మండల ప్రధాన కార్యదర్శి ఆరేం రవికుమార్, ఉపాధ్యాయులు కల్తి రామకృష్ణ, మైపతి గణేష్, ఊకే పగడయ్య, కల్తీ రాంబాబు, గలిగె రాంబాబు, బోర్ర రాంబాబు, ఆదివాసి సంఘ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదివాసి దినోత్సవ వేడుకలు

**- జెండా ఎగరేసిన రేగా**

**- భారీ ర్యాలీతో ఆకట్టుకున్న ఆదివాసిసాంస్కృతి సంప్రదాయాలు**

కరకగూడెం, ప్రభాతవార్త:



మండలంలో ఘనంగా ఆదివాసి దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మండల పరిధిలోని16 గ్రామ పంచాయతీల నుంచి ఆదివాసీలు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకొని ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆదివాసి దినోత్సవానికి ప్రజలు భారీ ఎత్తున హాజరై విజయవంతం చేశారు. సీతారాంపురం తెలంగాణ గ్రామీణ బ్యాంకు వద్ద ప్రధాన రహదారి నుంచి ఆదివాసి జేఏసీ మండల అధ్యక్షులు పోలేబోయిన వెంకటనారాయణ, కార్యదర్శి కలం సాంబమూర్తి చందా రామకృష్ణ కలం సంపత్ జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో డప్పు వాయిద్యాలు డీజే పాటలు కొమ్ము డాన్సులతో ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడే విధంగా నృత్యాలు చేస్తూ మండల ప్రధాన కేంద్రం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, మూడు కిలోమీటర్లు ర్యాలీ నిర్వహించి బట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వీరాపురం క్రాస్ వద్ద కొమరం భీం విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తమ జాతి కోసం చిన్న పెద్ద తేడా లేకుండా కార్యక్రమంలో పాల్గొన్నారు. కొమరం భీం విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఆదివాసి జెండాను ముఖ్య అతిథులు రేగా కాంతారావు జెండా ఆవిష్కరించి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రాంగణం అంతా ఆదివాసి నినాదాలతో మారుమోగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆదివాసి అస్తిత్వాన్ని రక్షించడం కోసం నాటి పాలకులతో పోరాడి ఆదివాసి జాతి ధైర్యాన్ని నిలిపిన మహా నీయుడు కొమరం భీముడని వారన్నారు. మహనీయుని ఆశయాలకు ముందుకు తీసుకు వెళ్లడానికి ప్రతీ ఆదివాసి బిడ్డ కదం తొక్కాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన సంస్కృతి కార్యక్రమాలలో కొత్తూరు గ్రామస్తులు చిన్న పిల్లల వేషదారణ ప్రదర్శించిన నృత్య ప్రదర్శన చూపరులను తుమ్మలగూడెం యువత కూడా ఆకట్టుకుంది. ఆదివాసి జేఏసీ నాయకులు ఏర్పాటు చేసిన రుచికరమైన ఆహారాన్ని భుజించి తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ నాయకులు ,మండల మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు, గ్రామ శాఖ నాయకులు గ్రామ పెద్దలు, గ్రామ పటేళ్లు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పందా)లో చేరికలు

**- ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య**

గుండాల ఆగస్టు 9 ప్రభాతవార్త:



సిపిఐ ( ఎంఎల్ )మాస్ లైన్ ( ప్రజాపంథా) నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలను చూసి ఆకర్షితులై గుండాల మండలంలోని పోతిరెడ్డి గూడెం, మటన్ లంక గ్రామాల నుండి ఊకె బాబు, కుంజా కృష్ణ లు శనివారం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ( ప్రజాపందా) కార్యాలయంలో ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర నాయకులు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, ఆ పార్టీ జిల్లా నాయకులు మాచర్ల సత్యం, ఈసం శంకర్, వాంకుడోత్ అజయ్, పార్టీ మండల కార్యదర్శి కొమరం శాంతయ్యలు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజాపంథా పార్టీ మారిన పరిస్థితికి అనుగుణంగా తన పంథాను మార్చుకొని భారతదేశాన్ని పెట్టుబడిదారీ దేశంగా గుర్తించి, వర్గ పోరాటాలను ఉదృతం చేస్తున్న క్రమంలో దేశంలోనే అనేకమంది విప్లవకారులు తమ వైపు ఆలోచిస్తున్నారని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఊకె బాబు, కుంజా కృష్ణ చేరికలు మండలంలోని పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని వారు కొనియాడారు. వీరే కాకుండా మండలంలోని అనేక గ్రామాల ప్రజలు ప్రజాపందా ఎంచుకున్న మార్గం సరైందని భవిష్యత్తులో ఈ పార్టీలో చేరడానికి సంసిద్ధతను వ్యక్తం చేస్తున్న వారున్నారన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నుండి ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ ప్రశ్నించే గొంతుకలను నొక్కి వేస్తూ, విప్లవ కారులపై తప్పుడు కేసులు పెట్టి జైలులకు పంపుతున్నారని ధ్వజమెత్తారు. ఇందిరా గాంధీ లాంటి వారు ఎమర్జెన్సీని పెట్టి విప్లవకారులను అణిచివేయడానికి పగటి కలలు కనీ విఫలమయ్యారని, బిజెపి ప్రభుత్వం కూడా అదే పరిస్థితిని భవిష్యత్తులో ఎదుర్కొంటుందని వారు ఈ సందర్భంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ మాస్ లైన్ ( ప్రజా పందా) నాయకులు తెల్లం రాజు, కోడూరి జగన్, ఈసం చంద్రయ్య, బోర్ర వెంకన్న, పూనెం లక్ష్మయ్య, పూనెం మంగయ్య, ఈసం కృష్ణ, సనప కుమార్, వూకె శ్రావణ్, మోకాళ్ళ ఆజాద్, పూనెం ప్రభాకర్, పూనెం మోహన్ రావు, లక్ష్మీనారాయణ ,అరేం రమేష్, మోకాళ్ళ పోతయ్య ,ఊకే వెంకన్న, ఈసం శ్రావణ్ పాల్గొన్నారు.

## ఆప్యాయతలకు ప్రతీక రక్ష బంధన్

**ఇల్లందు, ఆగస్టు 9, ప్రభాతవార్త:** అన్నా, చెల్లెలు, అక్క, తమ్ముళ్ల అనురాగాలు, ఆప్యాయతలకు ప్రతీకగా రక్షాబంధన్ నిలుస్తుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. శనివారం రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు మహిళలు ఎమ్మెల్యేకు రాఖీ కట్టి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి ఎన్.చంద్రభాను, ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్, ఎస్ఐలు శ్రీనివాస్ రెడ్డి, సూర్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





# ఘనంగా ఆదివాసీ దినోత్సవ వేడుకలు





**దమ్మపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త:** మండల కేంద్రం దమ్మపేటలో ఆదివాసి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారంప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిధి గా అశ్వారావుపేట సీఐ నాగరాజు, మార్కెట్ కమిటీ ఛైర్మెన్వాసం రాణి, శ్రీను పాల్గొని జండా ఆవిష్కరణ చేసారు. అలాగే మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు, మెచ్చా నాగేశ్వరరావులు పాల్గొని మాట్లాడుతూఆదివాసులు ఐక్యంగా ఉండి హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆదివాసి ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు కొర్సా వెంకటేష్ దొర, తెల్లంరామారావు దొర, గడ్డం వెంకటేష్, రావుల శ్రీనివాసరావు, బండారుసూర్యనారాయణ, తంబళ్ల రవి, వాడే వీరాస్వామిలు మాట్లాడుతూ జీ వో నెంబర్ 3పటిష్టంగా అమలు చేయాలనీ, 1/70 చట్టాన్ని అమలు చేయాలని, ఆదివాసి దినోత్సవంరోజున సెలవు ప్రకటించాలని, ఆదివాసి దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగానిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి సోయంప్రసాద్, మాజీ జెడ్పిటిసిలు సున్నం నాగమణి, పైడి వెంకటేశ్వరాఉ, ఏఎంసివైస్ ఛైర్మెన్ కొయ్యల అచ్చుతరావు, ఆదివాసి సంఘాల ఐక్యవేదిక నాయకులుకుంజా చినబాబు, సోయం వీరభద్రం, సున్నం శ్రీను, పర్సిక మారేష్, తాళ్ళదుర్గయ్య, ఆళ్ళ జంగం, తాటి చందర్ రావు, గుళ్ల రాంబాబు, అప్పిరెడ్డివెంకన్నబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన హక్కులను తొక్కిపడుతున్న పాలకులు





**అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త:** ఆదివాసి గిరిజన హక్కులను ప్రస్తుత పాలకులు తొక్కి పెడుతున్నారనిసిపిఐఎంఎల్ మాస్ లైన్ నాయకులు విమర్శించారు. ప్రపంచ ఆదివాసిదినోత్సవం పురష్కరించుకొని స్థానిక సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజనకమిటీ ఆధ్వర్యంలో జరిగిన సభ ప్రదర్శనలో రాష్ట్ర నాయకులు కెచ్చెలరంగారెడ్డి పాల్గొని మాట్లాడారు. ఆదివాసి హక్కుల కోసం భారత రాజ్యాంగంలోకల్పించిన 5 , 6 షెడ్యూల్డ్ లాను అమలు చేసి స్వయం పాలన అందించాలని ,1/70 రెగ్యులేషన్, పిసా చట్టం, అటవీ హక్కుల చట్టం, జీవో నెంబర్ 3 నుఅమలు చేయాలని హక్కు పత్రాలను ఇవ్వాలని, అటవీ అధికారుల దాడులు ఆపాలని,ఆదివాసి గిరిజన సంక్షేమానికి అవసరమైన నిధులు కేటాయించాలని ముఖ్యంగావిద్య, వైద్యం, ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ మాస్కలెన్ జిల్లా నాయకులు గోకినపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ దేశానికిస్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్నా గిరిజనుల అభివృద్ధి, సంక్షేమంకోసమే పని చేస్తున్నాయని ఎన్ని గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ నేటికీఆదివాసి గ్రామాలకు సరైన రహదారి సౌకర్యము, విద్య, వైద్యం, గృహవసతినిప్రభుత్వాలు కల్పించలేకపోతున్నాయని ప్రభాకర్ ఆరోపించారు. ఆదివాసిగిరిజనులు అందరూ ఐచెతన్యంతో, సంఘటితంగా పాలకులపై పోరాడాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంగాల కల్లయ్య, వాసం బుచ్చిరాజు, బాడిసలక్ష్మణ్ రావు, కంగాల భూలక్ష్మి, ధర్ముల శ్రీరాములు, పండ ముత్యాలు,కుంజా అర్జున్, కారం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల పరిరక్షణ దినోత్సవంగా జరుపుకోవాలి




**దమ్మపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త:** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఆదివాసీలందరూ హక్కుల పరిరక్షణ దినోత్సవంగాజరుపుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు అమర్లపూడి రాము పేర్కొన్నారు. శనివారం జరిగినకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అనేక త్యాగాలతో సాధించుకొన్నస్వాతంత్ర్యానంతరం ఆదివాసీ గిరిజనుల అభివృద్ధికి, రక్షణకు భారత ప్రభుత్వంఅనేక పథకాలు, ప్రణాళికలు రూపొందించామని, వారి రక్షణ కోసం రాజ్యాంగంలో 5,6షెడ్యూల్డ్ పొందుపరిచామని, కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని గొప్పగాకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పుతున్నాయని కానీ ఆదివాసీ, గిరిజనులబ్రతుకు నేటికి అన్ని రంగాల్లో వెనుకబడి వున్నాయని అన్నారు. అభివృద్ధిపేరిట ఆదివాసీ గిరిజనుల జీవనాధారమైన అడవులను, పోడు భూములను, ఖనిజ సంపదను పెట్టుబడిదారీ వర్గాల లాభాల కోసం కొల్లగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయనిఈ ప్రయత్నాలను ఎదిరించి ప్రభుత్వాలపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో అధికారం చేపట్టిన బీజేపీ ప్రభుత్వంమరింత వేగంగా ఆదివాసీ గిరిజన వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నదనిఅన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అనేక వాగ్దానాలు చేసిఅధికారం చేపట్టినా గత కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వంఅనుసరించిన ఆదివాసీ గిరిజన వ్యతిరేక విధానాలనే అనుసరిస్తున్నదని అన్నారు.సాగులో వున్న పోడు భూములన్నింటికీ అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కులుకల్పించలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తోడెందుర్గమ్మ, కురసం ముత్యాలరావు, కిసరి వెంకటేష్, తెల్లం నాగేష్, రాముడు,పండూరి వీరబాబు కుంజ పాపారావు, కుంజ కాంతారావు, వాడే గిరి, సోయంలక్ష్మయ్య, కొండ్రు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పరారీలో ఉన్న నిందితులను పట్టుకున్న పోలీసులు

**ఆళ్లపల్లి ఆగష్టు 09 ప్రభాతవార్త:** బూస్రాయి గ్రామంలో మడకం బీడ అలియాస్ రాజు గత ఆరో తారీఖున బూస్రా యి గ్రామమం లో యువతను చంపాడనే నేపథ్యంతో ఆ గ్రామానికి సంబంధించిన యువతి బంధువులు మడవి రాజు మొక్కటి చిన్న సోమయ్య భీమయ్య , వెంకటేశ్వర్లు వంజం గంగ , వంజం జోగ వీరు గ్రామానికి పోడియం గంగి ని అనే యువతని మడకం బీడ అలియాస్ రాజు మంత్రాలు చేసి చంపాడైన నేపథ్యంతో ఇతనిని కాళ్లు చేతులు కట్టేసి కర్రలతో కొట్టి చంపడంతో ఆరుగురు కొట్టి చంపిన వ్యక్తులు పరారీలో ఉండగా సిఐ సత్యనారాయణ ఎస్సై సోమేశ్వర్ ఠాణా సిబ్బందితో పరారీలో ఉన్న నిందితులు కోసం గాలిస్తుండగా వెంకటాపురంలో సింగారం రహదారి గుండా సత్తీస్గడ్ ప్రాంతానికి వెళుతుండగా పట్టుకున్నామని వారిని విచారించగా తామే మడకం బీడ అలియాస్ రాజును కట్టేసి కర్రలతో కొట్టి చంపామని ఒప్పుకున్నారు. వీరిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించామన్నారు. చనిపోయిన యువతి కామెర్ల వ్యాధితో చనిపోయిందని ప్రజలు చేతబడి క్షుద్ర పూజలు చేశారని మూఢనమ్మకాలను నమ్మవద్దని ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడవద్దని ఎవరైనా చేస్తే చట్టరీత్య చర్యలు ఉంటాయని దీనికి తోడు కఠినమైన శిక్షలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు




## ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జారె



**అశ్వారావుపేట రూరల్/దమ్మపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త:** స్తానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం హైదరా బాద్ ఉస్మానియాయూనివర్సిటీ ఆవరణలో విద్యార్థులు అనుబంధ సంఘాల నాయకులు ఆదివాసీ ప్రముఖులఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జారె పేట నియోజకవర్గ ప్రజలతో పాటు ఆదివాసి సోదరసోదరీమణుల సాంస్కృతిక సంపద జీవన విధానం సంప్రదాయాలపై హృదయపూర్వకఅభినందనలు తెలిపారు. ఆదివాసి సమాజ అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో విద్య ఆరోగ్యం ఉపాధిఅవకాశాలను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలు పాటలతో కార్యక్రమాన్నిఅలరించారు. ఆదివాసి హక్కుల పరిరక్షణలో ఎల్లప్పుడూ ముందుంటానని ఈ సందర్భంగా జారె స్పష్టం చేశారు.

## రామన్నగూడెంలో ఆదివాసీ దినోత్సవ వేడుకలు



**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామపంచాయతీలో భూ సమస్య ఉన్న భూముల వద్దశనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాఆదివాసీ జెండా ఎగుర వేసిన అనంతరంఆదివాసీ నాయకులు మాట్లాడుతూ రామన్నగూడెం గ్రామ రెవిన్యూ సర్వేనెంబర్:30,36,39 లలో ఉన్న సమస్య ను పరిష్కారం చేసే వరకు మా పోరాటంకొన్నసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మడకం నాగేశ్వరరావు, మడకంస్వరూప, కోర్స వెంకన్నబాబు, శ్రీను, చిన్నబాబు, మాడి సీతారాముడు, విజయకుమారి, చిన్నరాజు, మడకం కన్నారావు,సత్యవతి, నారం రాజకుమారి తదితరులుపాల్గొన్నారు.

## మొద్దులగూడెంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



**దమ్మపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలుశనివారం ఘనంగా జరిగాయి. మోరంపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూఆదివాసీలు ప్రాచీన చరిత్ర, సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే జీవన్కశైలితో ప్రకృతికి అత్యంత దగ్గరగా ఉంటారని అన్నారు. అందుకే వారినిప్రకృతి బిడ్డలుగా పిలుస్తారని వారి జీవనం చాలా నిరాడంబరంగా ఉంటుందనివారు తమ సంస్కృతిని, సంప్రదాయాలను తరతరాలుగా కాపాడుకుంటూ వస్తున్నారనిఅన్నారు. ఆధునిక ప్రపంచంలో ఆదివాసీల సంగీతం, నృత్యాలు, కళలు మరియు భాషలుచాలా విలువైనవి అని తెలిపారు. ఈ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా,ఆదివాసుల సంస్కృతిని, వారి హక్కులను గౌరవించాలని, వారి అస్థిత్వానికిమద్దతు ఇవ్వాలని కోరుకుందాం అన్నారు. ఈ సందర్భంగా, ప్రకృతి బిడ్డలైనగిరిపుత్రులకు హృదయపూర్వక ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేద్దాం. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు మొగిలి వెంకటేశ్వర్రావు,నారం లక్ష్మయ్య, సోయం శ్రీను, సిద్దిని శ్రీనివాస్, గణపా రాము, కుర్రంరాజారావు, పూచి నాగార్జున, కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డ చిన్నసత్యం, బాల శ్రీధర్, దొడ్డ భాస్కరరావు, వాడపల్లి రామారావు, శివ నాగరాజు పాల్గొన్నారు.

# పేరుకే గిరిజన చట్టాలు అమలులో శూన్యం

### జీవో నెంబర్ 3 ని పునరుద్ధరించాలి





### ఆదివాసీలు పోరాటాలతోనే హక్కులు సాధించాలి

*కారేపల్లి ఆగస్టు 9* ఆగస్టు 9 ప్రభాతవార్త

ఆదివాసీలు తమ హక్కుల పరిరక్షణకై పోరాటాలతోనే సాధ్యపడుతుందని ప్రభుత్వం పేరుకే గిరిజన చట్టాలని అమలులో మాత్రం శూన్యమని మాజీ శాసనసభ్యులు ఆదివాసీ నేత గుమ్మడి నరసయ్య అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా మండల కేంద్రమైన కారేపల్లి లో ఆదివాసీ నేతలు బచ్చలి వెంకటేశ్వర్లు కల్తీ రాంప్రసాద్ ల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీలు తమ సాంప్రదాయ రీతిలో నృత్యం చేసుకుంటూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొమరం భీము విగ్రహానికి పూలమాలలు వేయడంతోపాటు తుడుం దెబ్బ కార్యాలయం వద్ద ఆదివాసి పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కల్తీ రాంప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఆదివాసీ నేతలు మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు గిరిజన చట్టాలను పేరుకే పరిమితం చేస్తున్నాయని అమలులో మాత్రం చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ప్రభుత్వం మాత్రం జీవో నంబర్ 3 చట్టబద్ధతకు మూడు ఆప్షన్లను పరిశీలిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఆదివాసీ ప్రాంతాల్లో వంద శాతం ఉద్యోగం కల్పిస్తేనే ఆదివాసులకు న్యాయం జరుగుతుందని మిగతా ఆప్షన్లైన యాభై, జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తే ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల హామీ ప్రకారం 100 శాతం ఉద్యోగ కల్పనకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటన చేస్తూ... మరోవైపు మెగా డిఎస్సీలో ఆదివాసులకు 6 శాతం రిజర్వేషన్ అమలుకు పూనుకుని ఆదివాసులకు తీవ్ర అన్యాయం చేస్తున్నది. మెగా డిఎస్సీ నుండి ఆదివాసీ ప్రాంత పోస్టులు మినహాయించాలని ఏజెన్సీ స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని ఆదివాసి గిరిజన సంఘం పోరాడుతున్నట్లు తెలిపారుఆదివాసీలు నేటికీ విద్య, ఉద్యోగ, ఉపాధి, వైద్యావకాశాలుగానీ కనీస మౌలిక సదుపాయాలుగానీ వారికి అందుబాటులోకి రాలేదు. తమదైన ప్రత్యేక ఆచార వ్యవహారాలను, హక్కులను కోల్పోతున్నారు. తాము పోరాడి సాధించుకున్న హక్కులు క్రమంగా ఒక్కొక్కటిగా కనుమరుగవుతున్నాయి. అటవీ వనరులు, ఆదివాసీల హక్కుల పరిరక్షణకు సంబంధించిన సమస్యలపై పోరాడిగాల్సి న సమయం ఆసన్నమైందన్నారు. అటవీ, అటవీయేతర భూములను, ఉమ్మడి భూములను ప్రైవేటు కంపెనీలకు ధారాదత్తం చేయడానికి పెసా, అటవీ హక్కుల గుర్తింపు చట్టాలు ఆటంకంగా ఉన్నందున వీటిని నిర్దాక్షి ణ్యంగా రద్దుచేయడానికి అటవీ సంరక్షణ నియమాల పేరుతో 2023లో తీసుకొచ్చిన చట్టంతో ఆదివాసీలు ఇప్పటివరకు పోరాడి సాధించుకున్న అన్ని హక్కులూ అణచివేతకు గురవుతున్నాయన్నారు.. మరోవైపు ఆపరేషన్ కగార్ పేరుతో, మావోయిస్టు రహిత భారత్ని సృష్టిస్తామంటూ మోదీ ప్రభుత్వం ఆదివాసీలపై యుద్ధం ప్రకటించింది. వందనాది మంది ఆశీర్వాసీలను కేసులపేరులలో పెట్టారని ఇదెక్కడి న్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గి కృష్ణ, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు బచ్చలి వెంకటేశ్వర్లు, పూణెం శివరాం ఈ సంభాస్కర్ ఎంపీటీసీల గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు వజ్జ రామారావు, ఆదివాసి జిల్లా ప్రధాన కార్యదర్శి వట్టం నాగేశ్వరరావు, హెల్త్ సెంటర్ ఉద్యోగుల సంఘం నాయకురాలు జ్యోతి, శివరాం ,తాటి రామారావు, తాటి సరోజిని, కురసం సత్యనారాయణ ,బొర్రా స్వామి, పొడుగు పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకల

*కారేపల్లి ఆగస్టు 9 ప్రభాతవార్త:*



సింగరేణి మండలంలో శనివారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక ఆయన రాఖీ పౌర్ణమి సందర్భాన్ని పురస్కరించుకొని గ్రామాలలో సోదరీమణులు తమ సోదరుల చేతికి రాఖీలు కట్టి, స్వీట్స్ తినిపించి, శుభాకాంక్షలు తెలిపారు. సోదరులు తమ చెల్లెళ్లకు అక్షి ంతలు వేసి ఆశీర్వదించారు. అక్కలకు పాదాభివందనాలు చేసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఎక్కడెక్కడో ఉన్న తమ అక్క చెల్లెళ్ళు శనివారం ఉదయం కల్లా తమ పుట్టింటికి చేరుకొని, తమ సోదరులకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా సోదరులు రాఖీలు కట్టిన తమ అక్క చెల్లెళ్లకు తమకు ఉన్నంతలో నూతన వస్త్రాలు, నగదు బహుమతులుగా అందజేశారు. పిండివంటలతో, షడ్రుచులతో వారికి విందు భోజనాలు ఏర్పాటు చేశారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా కారేపల్లి మండల కేంద్రంతో పాటు, గ్రామాలలో సైతం రాఖీ దుకాణాలు ఏర్పాటు చేసుకొని, అతివలను ఆకర్షించే వివిధ రకాల రాఖీలను విక్రయించారు. అదేవిధంగా స్వీట్ దుకాణాల వద్ద సైతం శనివారం రద్దీ నెలకొంది. ఈ సందర్భంగా కారేపల్లి మండలం మేకల తండాకు చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు బానోత్ రామమూర్తి కుమారుడైన ,ఇటీవల పోలీస్ శాఖలో ఏసీపీ గా ఎన్నికైన లక్షీ ్మ వరప్రసాద్, తమ సోదరి డాక్టర్ స్నేహతో రాఖీ కట్టించుకున్న అనంతరం మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ అని, దూరంగా ఉన్న అన్నా చెల్లెలు ఈ ఒక్క రోజైనా కలసి ఆనందంగా గడుపుతారని సంతోషం వ్యక్తం చేశారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా అక్క చెల్లెళ్ళ రాకతో గ్రామాలలో పండగ సందడి నెలకొంది.

# కామేపల్లిలో ఘనంగా రక్షాబంధన్

### అన్నా చెళ్ళెల్ల అనురాగ బంధానికి ప్రతీకగా వేడుకలుఆప్యాయతలను పంచుతూ ముంజేతికి రాఖీలువేడుకల్లో పాల్గొన్న మేకల మల్లిబాబు

*కామేపల్లి,ఆగస్టు 9 ప్రభాతవాం*





్త : కామేపల్లి మండల వ్యాప్తంగా శనివారం రక్షా బందన్ వేడుకలను సాంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. అన్నా చెళ్ళెల్ల అనురాగ బంధానికి ప్రతీకగా రక్షా బందన్ వేడుకలను జరుపుకోవడం జరిగింది. సోదర సోదరీమణుల మధ్య ఉన్న అనురాగ, ఆప్యాయతల కు ప్రతీకగా ఈ రక్షా బందన్ జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సోదర సోదరీమ ణులు సోదరభావాన్ని చాటిచె పుతూ ఆప్యాయతలను పంచుతూ ముంజేతికి రాఖీలను కట్టారు. జీవితాంతం రక్షణగా ఉండాలని అక్కాచె ల్లెల్లు, అన్నతమ్ముళ్లను ఈ సందర్భంగా వేడుకోవడం జరిగింది. గత ఏడాదికంటే ఈ ఏడాది రక్షా బందన్ వేడుకల ప్రాధాన్యత కొంత పెరిగింది. అయితే రాఖీల ధరలు మాత్రం విపరీతంగా పెరగడంతో మహిళలు కొంత ఆర్థిక భారానికి లోనుకావడం జరిగింది. మండల పరిధిలోని పండితాపురంలో నిర్వహించిన రక్షాబంధన్ వేడుకల్లో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొన్నారు. మల్లిబాబు యాదవ్ వారి చెల్లెల్లు సైదమ్మ, కుటుంబ సభ్యులు అన్నపూర్ణ, మేకల మహేష్ బాబు, ధనలక్షి ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా కామేపల్లిలో నిర్వహించిన రాఖీ పౌర్ణమి వేడుకల్లో పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్వి రాకేష్, వారి సోదరి నవ్య, మద్దులపల్లిలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొ న్నారు. మద్దులపల్లి గ్రామంలో మహిళలు, వృద్ధ మహిళలు ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి రాఖీలు కట్టి ఆత్మీయతతో పాటు అభిమానాన్ని చాటుకోవడం జరిగింది.

# అధికారులు మా రహదారి బాగు చేయరా

### బురదలో కూరుకుపోయిన లారీ

*కారేపల్లి ఆగస్టు 9 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన కారేపల్లి లో గల భరత్ నగర్ కాలనీ యందు రహదారి మార్గం బురదమయంగా మారడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ మార్గంలో 100 మీటర్లు సీసీ నిర్మాణం చేపట్టకపోవడంతో వర్షాకాలం వచ్చిందంటే స్థానికులు నానా అవస్థలు పడుతున్నారు. శనివారం రైల్వే కి సంబంధించిన సిమెంట్ దిమ్మలతో వెళ్తున్న లారీ దిగబడిపోవడంతో వాహనదారులకు పాదచారులకు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ విషయమై పలుమార్లు అధికారులకు విన్నవించిన ఎవరూ పట్టించుకోవడంలేదని స్థానికుల ఆరోపిస్తున్నారు. ఈ రహదారి మార్గం స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయం అంగన్వాడి చిన్నారులు రైతులు ప్రతినిత్యం రాకపోకలు కొనసాగిస్తూ ఉంటారు. గతంలో సిసి రోడ్డు వేస్తున్నామని తెలిపి కంకరతో ఉన్న వారిని తవ్వి సంత వరకు రోడ్డు మంజూరు అయిందని అ సీసీ ఇంతవరకు వచ్చిందని మిగతాదంతా రహదారి మార్గం తొలగించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ రహదారి మార్గాన్ని నిధులు మంజూరు చేసి సీసీ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

### ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమానికి పాలక ప్రభుత్వాలు కృషి చేయాలి జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ

*కామేపల్లి,ఆగస్టు 9 ప్రభాత వార్త:*



ప్రపంచ ఆదివాసి దినోత్సవం ను తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో శనివారం ఘనంగా కామేపల్లి మండలం ఊటవా గు గ్రామంలో నిర్వహించారు. వేడుకల విశిష్టతను ఈ సందర్భంగా వివరించారు. ఆదివాసీల అభివృద్ధి సంక్షేమానికి పాలక ప్రభుత్వాలు పాటుపడాలని వారి హక్కులను సంరక్షి ంచా లని కోరారు. అనంతరం ఊటుకూరు, పింజరమడుగు, మద్దులపల్లి, కెప్టెన్ బంజర గ్రామాలలో జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ, జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు, గంగరాజు, సోమయ్య, ముఖేష్, రవీందర్, వెంకటేశ్వర్లు, కొరపాటి సీతారాములు, చిన్న రామచంద్రయ్య, అనంత రాములు, ఎట్టి రాములు, మీసం కోటేష్, రాంబాబు, బుర్ర వెంకటేశ్వర్లు, రాములు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగిలేటికి రాఖీ కట్టిన ఎమ్మెల్యే...

*సత్తుపల్లి ఆగస్టు 9 ప్రభాతవార్త :*



రాఖీ పండగ సందర్భంగా సత్తుపల్లి వచ్చినరాష్ట్ర రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ చైర్మన్ మువ్వా విజయబాబులకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ శనివారంరాఖీ కట్టి అన్నా, చెల్లెల ఆప్యాయతల అనుబంధాలను పంచుకున్నారు. మున్సిపల్ కమిషనర్ కె నరసింహు



మున్సిపల్ ఏఈ సురేష్ లకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు రాఖీ కట్టి సోదర భావాన్ని చాటుకున్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా సత్తుపల్లి పట్టణం తో పాటు పలు గ్రామాల్లో అక్క తమ్ముడు అన్నా చెల్లి లురాఖీ కట్టుకొని తమ బంధాన్ని నిలుపుకున్నారు. అన్నా చెల్లెలు అక్క తమ్ముడు బంధం చాలా బలమైందని ఆ బంధానికి ప్రతిరూపమే ప్రతి ఆడబిడ్డ తమ సోదరులకు రాఖీ కట్టి వారి ఆనందాన్ని వ్య క్తపరుస్తూ అదే ఈ రాఖీ పౌర్ణమి గా జరుపుకుంటారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ లకు మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి పలువురు సోదరీమణులు రాఖీ కట్టి తమ అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని చాటుకున్నారు.

# ఆదివాసీలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం...

## - ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే...

*సత్తుపల్లి ఆగస్టు 9 ప్రభాతవార్త :*

రాష్ట్రంలో ఆదివాసి గిరిజనులకు ఇందిరమ్మ ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగాసత్తుపల్లి ప్రధాన రహదారి పక్కనే ఉన్న గిరిజనుల ముద్దుబిడ్డ కొమరం భీమ్ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ శనివారం పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో తన గెలుపు కోసం ఆదివాసి బిడ్డలు పాత్ర కీలకమని వారు పెట్టుకున్న నమ్మకాన్ని తప్పకుండా నెరవేరుస్తామనివారికి ఎల్లవేళలా అండదండలుగా ఉంటామని ఆమె అన్నారు. ఇందిరమ్మ ఇల్లు ఆదివాసీలకి ఎక్కువ మందికి ఇవ్వటం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. గిరిజనుల హక్కుల కోసం పోరాడిన యోధుడు కొమరం భీమ్ అని ఆయన ఆశయం కోసం పని చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ అన్నారు. కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలవేసి ఆయన నివాళులర్పించారు. చల్ జంగల్ జమీన్ నినాదంతో



కొమరం భీమ్ సాగించిన తెలంగాణ సాయుధ పోరాటం ఎంతోమంది గిరిజనులకు చట్టాలు తెచ్చిపెట్టిందని కొమరం భీమ్ చూపించిన మార్గమే నడవడమే మనం ఇచ్చే ఘన నివాళి అని దండు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజల రాణి , మండల,పట్టణ అధ్యక్షులు శివ వేణు, గాదే చెన్నారావు, గిరిజన సంఘం నాయకులు దారా భీమయ్య పూచి గోవర్ధన్ ఊకె వీరాస్వామి,రాముడు, లింగయ్య,రాంబాబు, శీను, మాజీ ఎంపిటిసి కృష్ణారావు, తదితర గిరిజన నాయకులు హాజరైన వారిలో ఉన్నారు.

# పెనుబల్లిలో ఆదివాసీ దినోత్సవ వేడుకలు

*పెనుబల్లి, ఆగస్టు 09, ప్రభాతవార్త:*

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పెనుబల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న కొమరం భీమ్ విగ్రహానికి ముఖ్య అతిథిగా హాజరైన పెనుబల్లి తహశీల్దార్ నారాయణమూర్తి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఆదివాసీ సమాజం అభివృద్ధి చెందాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సీనియర్ నాయకులు కాకా వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంది వెంకటేశ్వరరావు, ఆదివాసీ ఉద్యోగ సంఘ నాయకులు కొర్సా గంగాధర్, ఆదివాసీ నాయకులు తెల్లం సురేష్, పద్దం తిరుపతిరావు, వద్దం శివ, రాస శ్రీను, రాజినేని రాంబాబు,



సరియం నాగేశ్వరరావు, గ్రామ, మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, ఆదివాసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుల, మతాలకతీతంగా రక్షాబంధన్

*కల్లూరు, ఆగస్టు 09, ప్రభాతవార్త:*

సోదర సోదరి ప్రేమభిమానాల పండగ రక్షాబంధన్. భారతదేశం లౌకిక దేశం.. మత సామరశ్య దేశం.. అనడానికి ఈ దృశ్యమే సాక్షాత్కారం.. కల్లూరు మున్సిపాలిటీ మెయిన్ రోడ్డు నందు రాఖి దుకాణాల ముందు మహిళల సందడి చేశారు. ఆర్టీసీ ఉచిత ప్రయాణం తొ కుటుంబం లోని మహిళలు అందరూ బయలు దేరుతున్నారా? అన్నట్లు బస్సుల్లో హడావిడి సాగింది.



# ఆదివాసీ యోధులకు బీఆర్ఎస్ నాయకుల ఘననివాళి

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా భద్రాచలం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో మార్కెట్ సెంటర్ లో గల మన్యం వీరుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పార్టీ నాయకులు మానే రామకృష్ణ మాట్లాడుతూ ఆదివాసులందరికీ



ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు, ప్రపంచం మన వరకు ఆదివాసిలే మూలమని ఆదివాసీ హక్కులు చట్టాలు కాపడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్,అయినాల రామకృష్ణ మహిళ విభాగం అధ్యక్షురాలు కావూరి సీతామహాలక్ష్మి, కార్మికులభాగం నాయకుల చిట్టిమల్ల అనిల్ కుమార్, ఆటో రావూరి రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# తల్లాడలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు..

*తల్లాడ, ఆగస్టు 9, ప్రభాతవార్త:*



రాఖీ పౌర్ణమి పర్వదిన వేడుకలను శనివారం తల్లాడ మండలం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అక్క, తమ్ముడు, సోదరి సోదరీమణులు ఒకరినొకరు ఆప్యాయంగా రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలంపు్కంన్నారం. నారాయణపురం గ్రామంలో తల్లాడ ప్రెస్ క్లబ్ కార్యదర్శి దేవపత్తిని సీతారాములు కుమార్తెలు శృతి, యమున తమ్ముడు కుమార్తె శైలు, ఉదయ్ చరణ కి తమ అభిమాన సోదరికి రాఖీ కట్టి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. తొలుత దేవాలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాజకీయ నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరూ పండగను అనురాగం, ఆప్యాయతల నడుమ జరుపుకున్నారు.

# ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

*పెనుబల్లి ఆగస్టు 9 ప్రభాతవార్త:*




మండల ప్రజలు శనివారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. అన్నా చెల్లెలు అనుబంధానికి ప్రతీక గా అన్నదమ్ములకు అక్క చెల్లెళ్ళు సుదూర ప్రాంతాల నుండి తమ పుట్టిల్లు కు వచ్చి అన్నదమ్ములకు రాఖీలు కట్టారు అనంతరం తమ పుట్టింటికి వచ్చిన అక్కచెల్లెళ్లకు పసుపు కుంకుమతో పాటు నూతన వస్త్రాలు పెట్టి రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం రెండవ శనివారం ఆదివారం వరుసగా మూడు రోజులు సెలవు రావడంతో సుదూర ప్రాంతాల నుంచి సైతం గ్రామాలకు ఆడపడుచులు రావడంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొన్నది మండల కేంద్రంలోని స్వీట్ షాపులు,రాఖీలు అమ్మే దుకాణాలు,బస్టాండ్లు, బస్ లు సైతం మహిళలతో కోలాహాలంగా ఉన్నాయి.

# రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీలు కట్టిన ఏఎంసి చైర్మన్

*కల్లూరు, ఆగస్టు 09, ప్రభాతవార్త:*



రాఖీ పౌర్ణమి సందర్భంగా సోదర భావంతో మీరు మాకు రక్ష మేము మీకు రక్ష మనమంతా కాంగ్రెస్ పార్టీకి రక్ష అంటూ కల్లూరు పెనుబల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి రాఖీ పౌర్ణమి సందర్భంగా కల్లూరు లో ప్రముఖ కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్కినేని కృష్ణ గృహంనకు వెళ్లి సోదరి భావంతో రాఖీ కట్టి కులమతాలకు అతీతంగా, హిందూ ముస్లిం, తారతమ్యాలు లేకుండా, రాఖీలు కట్టారు. అలాగే కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు, ఆలయ కమిటీ చైర్మన్, దారా రంగ, తక్కెళ్ళపూడి వెంకట దుర్గాప్రసాద్, పెద్ద పోయిన శ్రీనివాసరావు, బత్తుల రాము, ఎస్కె ఉస్మాన్ తురాబ్ అలీ, తోట సుబ్బారావు, రాజబోయిన శీను, దొడ్డపునేని శ్రీను లకు రాఖీలు కట్టి మిఠాయిలు పంపిణీ చేశారు. కల్లూరు పెనుబల్లి, మండలాల ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



*నేలకొండపల్లి, ఆగస్టు 9 (ప్రభాతవార్త) :*
యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం నేలకొండపల్లి నందు మండల యూత్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పిఎస్ఆర్ సెంటర్ నందు కేకును రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని కట్ చేశారు. అనంతరం వృద్ధులకు వికలాంగులకు ఆయన పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి నాగరాజు, మండల ఉపాధ్యక్షులు మారుతి కోటి, గొలుసు పవన్, వీరబాబు, మండల కార్యదర్శి గుండు మహేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు సోమనబోయిన సాయి నవీన్, కైలాసపు గోపి, అనంత నాగేంద్రబాబు, లాలు, పాషా, సైదా, కొండ ఉపేందర్, బచ్చలకూరి ప్రతాప్, అప్పన్న కార్తీక్, కడియాల నరేష్, కాసాని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రక్షాబంధన్ పవిత్రమైన సోదరభావాన్ని బలోపేతం చేసే పండుగ.



*తిరుమలాయపాలెం, ఆగస్టు 09(ప్రభాత వార్త)*
రక్షాబంధన్ పవిత్రమైన సోదరభావాన్ని బలోపేతం చేసే పండుగని తిరుమలాయపాలెం తహసీల్దార్ లూథర్ విలస్స్ అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో ఆడపడుచులు లూథర్ విలస్స్ కు రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగాతహసీల్దార్ లూథర్ విలస్స్!! మాట్లాడుతూ, సోదర సోదరీమణుల మధ్య ఆత్మీయత అనుబంధం పెంచేది ఈ రాఖీ పండుగ అని అన్నారు. తెలంగాణలో కులమతాలకు అతీతంగా సోదర భావంతో జరుపుకునే పండుగల్లో ఇదొక గొప్ప పండుగ అని అన్నారు. ఈ పండుగ ద్వారా మానవ సంబంధాల గొప్పతనం గుర్తుకు వస్తుందన్నారు. బంధాలను అతికించే ఈ పండుగను ప్రతి ఒక్కరూ ఘనంగా జరుపుకోవాలని, దేవుడి దయతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నాని ఆయన పేర్కొన్నారు.అన్నా చెల్లెళ్ళు, అక్కా తమ్ముళ్ళ అనుబంధానికి ప్రతీక అయిన రక్షాబంధన్ పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ఈ పండుగ ప్రేమానురాగాలకు సూచికగా జరుపుకుంటారని గుర్తు చేశారు. రాఖీ పండుగ వేడుకలు సోదరభావాన్ని పెంపొందించాలని ఆకాంక్షి ంచారు. అన్న అంటే అమ్మలో సగం.. నాన్నలో సగం అని చెబుతూ చెల్లి తన అన్న ఉన్నత శిఖరాలు ఎదగాలని కోరుకుంటూ రాఖీ కడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసీల్దార్ జి.సుధీర్, సీనియర్ అసిస్టెంట్ వాసీమ్,జూనియర్ అసిస్టెంట్ జోష్నా తదితరులు పాల్గొన్నారు.

## అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ.!

*తిరుమలాయపాలెం, ఆగస్టు 09(ప్రభాత వార్త)*



అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగను మండల వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. అన్నాతమ్ముళ్ళు, అక్కాచెల్లెళ్లు ఎంతగానో ఇష్టపడే ఈ రక్షా బంధన్ వేడుకలను ప్రతి కుటుంబంలో అక్కాచెల్లెళ్లు తమ సోదరులకు రాఖీలు కట్టి ఆశీర్వదించారు. ఉదయం 06 గంటల నుంచే ఇళ్లలో పండుగ వాతావరణం నెలకొంది. అన్నదమ్ములకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. ఈ మేరకు రాఖీ కట్టిన సోదరీమణులకు సోదరులు కానుకలు అందించారు. రాఖీ, ఇతర దుకాణాలు అమ్మకాలతో రద్దీగా మారాయి, పలు పార్టీలు, ప్రజా సంఘాలు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో మండల పరిధిలోని బచ్చోడు, జూపెడ, కాకరవాయి, సుబ్లేడు, పిండిప్రోలు పలు గ్రామాలలోని పలువురికి రాఖీలు కట్టి వేడుకలు నిర్వహించుకున్నారు.

## అన్నదాతల పాలిట మృత్యు పాశాలుగా విద్యుత్ తీగలు

### ..నిత్యం ఎక్కడో ఒక చోట విద్యుత్ ప్రమాదాలు
### నిర్లక్ష్యం వీడని అధికారులు..
### తక్షణమే విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి:



*తిరుమలాయపాలెం, ఆగస్టు 09(ప్రభాత వార్త)*
ప్రాణాలు పోతే తప్ప అధికారులు స్పందించరని స్పష్టం అవుతుంది. అన్నదాతల పాలిట మృత్యు పాశాలుగా కరెంటు తీగలు మనిషికి తాకే ఎత్తులో ఉన్నాయని విద్యుత్ అధికారులకు పదే పదే చెబుతున్న వారు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఇందుకు ఒక ఉదాహరణ అని బిఆర్ఎస్ నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి, రంగాపురం బాలకృష్ణ అన్నారు. తిరుమలాయపాలెం మండల పరిధి లోని రాజారం గ్రామంలో పిల్లి గుట్టకు వెళ్లే దారిలో!!రైతులకు ట్రాక్టర్ డ్రైవర్లు కు!! మనుషులకు తాకే ఎత్తులో తీగలు వేలాడుతున్నాయని, పం!!టపొలాల్లో విద్యుత్ ఘాతాలతో రైతులు తరచూ ప్రాణాలు కోల్పోతున్నా, చర్యలు చేపట్టాల్సిన సంబంధిత అధికార యంత్రాంగం చూసి చూడనట్టు వ్యవహరించడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని తెలుస్తుందని, మరమ్మత్తు చేయించాలని విద్యుత్ శాఖ అధికారులకు గత సంవత్సర కాలం నుంచి చెబుతున్న పట్టించుకునే పరిస్థితిలో అధికారులు లేరన్నారు. ఏదైనా జరగరాని ప్రమాదం జరిగి రైతులు ప్రాణాలు కోల్పోతే దీనికి ఎవరు బాధ్యత వాహిస్తారని వారు ప్రశ్నించారు. అన్నం పెట్టే రైతన్నకు విద్యుత్ తీగలు మృత్యు పాశాలుగా తయారవుతున్నాయని, రైతులు విద్యుత్ శాఖ అధికారులకు ఎన్ని సార్లు చెప్పిన ప్రమాదల నివారణపై శ్ర!!!ద్ధచూపటం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే పొలాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలను పెద్ద స్తంభాల ద్వారా అందనంత ఎత్తులోకి పునరుద్ధించాలని రాజారం రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కొప్పుల.ఉపేందర్ రెడ్డి, గ్రామశాక అధ్యక్షులు రంగాపురం.బాలకృష్ణ గౌడ్!!!డిమాండ్ చేశారు.




## ఘనంగా సినీ నటుడు మహేష్ బాబు పుట్టినరోజు వేడుకలు

*నేలకొండపల్లి, ఆగస్టు 9 (ప్రభాతవార్త) :*



ప్రముఖ సినీ నటుడు మహేష్ బాబు పుట్టినరోజు వేడుకలు శనివారం నేలకొండపల్లి నందు మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్త్ డే కేక్ ను నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వృద్ధులకు వికలాంగులకు పండ్లు, బ్రెడ్లను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, కాంగ్రెస్ నాయకులు మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ నాయకులు రెడ్డిమల్ల బాబురెడ్డి, చింతల లక్ష్మీ నారాయణ, గుడిబోయిన వెంకటేశ్వర్లు, కొండా ఉపేందర్, నాగరాజు, బండి రాజు, కడియాల నరేష్ ,కుమార్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

*నేలకొండపల్లి, ఆగస్టు 9 (ప్రభాతవార్త):*



రాఖీ పౌర్ణమి పండుగ దినోత్సవ వేడుకలు శనివారం నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే దేవాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆరెగూడెం గ్రామం నందు భవితపవిత్ర అనే అక్కా చెల్లెలు ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా రాఖీ పర్వదినాన రాఖీలు పరస్పరం కట్టుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వారి అనుబంధంను మరింత బలపరిచే విధంగా ప్రతి ఏడాది రాఖీ పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు. మండలం లోని పలువురు సోషల్ మీడియా వేదికగా రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పండుగ వలన పలు దుకాణాలు సందడిగా కనిపించాయి. మూటాపురం గ్రామంలో పాలేరు డివిజన్ కాంగ్రెస్ నాయకుడు, సొసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ళ కృష్ణారావు నివాసంలో రాఖీ పండుగ సందడి నెలకొంది. రావెళ్ళ కృష్ణారావుకు సోదరి రాఖీ కట్టి ఆశ్వీరాదం తీసుకున్నారు.

## ఐద్వా ఆధ్వర్యంలో ఘనంగా రాఖీ వేడుకలు!!

*నేలకొండపల్లి, ఆగస్టు 9!! (ప్రభాతవార్త):*



అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నేలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం రాఖీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఏఎస్ఐతో పాటు ఇతర పోలీసు సిబ్బందికి ఐద్వా సంఘం నాయకులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సంఘం జిల్లా నాయకులు బెల్లం లక్ష్మీ , ఐద్వా మండల కార్యదర్శి బలుసు ప్రమీల, నాయకులు వెంకటలక్ష్మి , మున్నంగి లక్ష్మి , వెంకట్రావమ్మ, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డిసిసి అధ్యక్షులు పువ్వాళ

*కామేపల్లి,ఆగష్టు 9 (ప్రభాత వార్త):*
కామేపల్లి మండలం టేకుల తండా కు చెందిన కాంగ్రెస్ నాయకులు,తాళ్ల గూడెం మాజీ సర్పంచ్ సపవట్ శంకర్ కుమార్తె శ్రీ దివ్య తులసి గోపాలకృష్ణ ల వివాహ మహోత్సవ కార్యక్రమం కొత్త లింగాల క్రాస్ రోడ్ లోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో శనివారం ఘనంగా జరిగింది. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,మండ ల కాంగ్రెస్ కమిటీ పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,డిసిసిబి డైరెక్టర్



మేకల మల్లి బాబు యాదవ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్,ఆత్మ కమిటీ డైరెక్టర్ దమ్మాలపాటి సత్యనారాయణ,మాజీ ఎంపీటీ సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్ బాబు,షేక్ పతే మహమ్మద్, తోటకూరి శివయ్య,మండల యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దొడ్డ వేణు,మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య, మాజీ ఎంపీపీ మాలోత్ సరిరామ్ నాయక్,నల్లమోతు వెంకట నరసయ్య,జక్కంపూడి వెంకటేశ్వర్లు,మద్దిని నరసింహా రావు,సంద్యాల రవీందర్ రెడ్డి,సపవట్ కిషన్ నాయక్, బానోత్ నరసింహా నాయక్, నల్లమోతు రామకృష్ణ ప్రసాద్, మురళి,రిటైర్డ్ ఉపాధ్యాయు దు సున్నా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ఆదివాసీ ప్రజలను అన్ని రంగాల్లో ముందుంచడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం

- కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

- రైల్వే స్టేషన్ నుండి కొత్తగూడెం క్లబ్ వరకు పోలీస్‌లు, ఆదివాసీలు, స్థానికులతో భారీ ర్యాలీ

- ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు





**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 9 – ప్రభాతవార్త:**

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్ ప్రాంగణం నుండి కొత్తగూడెం క్లబ్ వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో పోలీస్ అధికారులు ఆదివాసీ నాయకులు ప్రజలు స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కొత్తగూడెం క్లబ్లో ఈ ర్యాలీ నందు పాల్గొన్న ఆదివాసీ నాయకులు ప్రజలతో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ముందుగా జిల్లా ప్రజలకు ప్రపంచ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా శనివారం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఆదివాసి జిల్లాగా పేరొందిన భద్రాద్రి జిల్లాలో నివసించే ఆదివాసి ప్రజలు అన్ని రంగాల్లో ముందుండేలా చూడడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. ఇందులో భాగంగానే ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల కోసం ప్రభుత్వం తరఫున జిల్లా పోలీస్ శాఖ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసి ప్రజలకు విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువత కోసం స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు ఏర్పాటు చేయడమే కాకుండా వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు శిక్షణ తరగతులను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. చర్ల మండలంలోని చెన్నాపురం,పూసుగుప్ప సరిహద్దు గ్రామాల్లో సుమారుగా రెండు కోట్ల రూపాయల వ్యయంతో రెండు మొబైల్ హాస్పటల్‌లను, దుమ్ముగూడెంలో రెండు కోట్ల రూపాయల వ్యయంతో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను,పూసగుప్ప నుండి చత్తీస్గడ్ సరిహద్దు వరకు రెండు కిలోమీటర్ల దూరం రోడ్డును సుమారుగా మూడు కోట్ల రూపాయలతో నిర్మించడం జరిగిందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంత యువతకు ఉపయోగపడే విధంగా ప్రతి నియోజకవర్గ కేంద్రంలో పోలీస్ శాఖ సహకారంతో గ్రంథాలయాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ పునరావాస పాలసీకి ఆకర్షితులై ఈ సంవత్సర కాలంలో సుమారుగా 300 మందికి పైగా నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులు లొంగిపోవడం జరిగిందని తెలిపారు.జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసీలకు అండగా ఉంటూ వారి సంక్షేమం,అభివృద్ధి కొరకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.అనంతరం జిల్లాలోని ఆదివాసీ కుటుంబాల నుండి ఉద్యోగాలలో మరియు చదువులో ప్రతిభ కనబరిచిన వారిని ఘనంగా సత్కరించారు.ఈ సమావేశంలో పాల్గొన్న వారందరికీ ఈ సందర్భంగా సహపంక్తి భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కొత్తగూడెం టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్, చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం వన్టౌన్ సిఐ కరుణాకర్, 3టౌన్ సీఐ శివప్రసాద్, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది, ఆదివాసీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## వరుణ దేవా.. వరమియ్యవా

- ముఖం చాటేసిన వర్షాలు

- నష్టపోతున్న రైతులు



**అశ్వాపురం(ప్రభాతవార్త):**

మండల వ్యాప్తంగా రైతుల కళ్ళల్లో ఆనందం కరువయ్యింది. ప్రతి సంవత్సరం ఈ సమయంలో ఉత్సాహంగా చాలా బిజీగా ఉండే రైతన్నలు వరుణ దేవుడి కోసం ఎదురు చూస్తున్నారు. ఉదయాన్నే న్యూస్ పేపర్ చూసినా లేదా సోషల్ మీడియాలో చూసినా పట్టణాల్లో ముంచెత్తుతున్న వర్షాలు. కానీ ఇక్కడ పరిస్థితి వేరుగా ఉంది. పట్టణాల్లో కుండపోత.. పల్లెల్లో ఉక్కపోతలా మారిపోయిన వాతావరణం. ఈ సంవత్సరం తగినంత వర్షపాతం లేక ఖరీఫ్ సాగు కష్టసాధ్యమే అనుకుంటున్న సమయంలో గత పదిహేను రోజుల కిందట వచ్చినటువంటి వర్షాలు రైతులకు ఊపిరినిచ్చాయి.కోటి ఆశలతో సాగు మొదలుపెట్టిన రైతులు వర్షాలు పూర్తిగా ముఖం చాటేయడంతో దిగాలు పడ్డారు.అప్పటి వర్షాలకు మురగ దమ్ము తొక్కి నాటుకు సిద్ధమయ్యేలోపు వర్షాలు కనుమరుగైపోయినాయి.తొక్కిన దమ్ములు ఎండిపోతున్నాయి.ఇంకొక మూడు నాలుగు రోజులు పరిస్థితి ఇలాగే ఉంటే నారుమళ్ళు కూడా ఎండిపోయే ప్రమాదం ఉంది.మండలంలోని ప్రధాన చెరువుల్లోకి కొంతమేరకు నీరు చేరటంలో ఆ ఆయకట్టు పరిధిలో కొంత మేరకు నెమ్మదిగా వరినాట్లు సాగుతున్నాయి.ముఖ్యంగా ఆయా చెరువుల ఆయకట్టు పెద్దదిగా ఉండటంతో తూములు తెరిచి నాట్లు వేస్తున్నా ముందు ఉన్న ఆయకట్టు రైతులు మాత్రమే వేయగలుగుతున్నారు.చివరి ఆయకట్టు వరకు నీళ్ల చేరాలంటే ఇంకో పది రోజులు పట్టేలా ఉందని,ఇప్పటికే వరి నార్లు పోసి నెలకు పైగా అయి నార్లు కూడా ముదురు నార్లు అవుతున్నాయని,దీంతో దిగుబడి పై కూడా ప్రభావం పడే అవకాశం లేకపోలేదని రైతులు వాపోతున్నారు.నాట్లు వేసిన రైతులు కూడా సాటి రైతులు నాట్ల కోసం తమ నాట్లు కూడా నీళ్ల లేక ఎండిపోతున్నాయన్నారు.చెరువుల్లో నీళ్ల ఉన్నా ,ముందు వచ్చే తుఫాన్ లతో సాగుకు ఢోకా లేదని కానీ ఈ సమయంలో ఒకటి రెండు తుఫాన్లు వస్తె సకాలంలో నాట్లు ముగించుకోవచ్చని,సాగు నీళ్ల తిప్పలు తప్పుతుందని అంటున్నారు.ఇంకా ఎన్నిరోజులో వర్షాల కోసం ఎదురుచూపులు.వర్షాధారిత వరి పొలాలలో నార్లు పోశారు తప్ప ఇంకా వ్యవసాయ పనులు మొదలు పెట్టనేలేదు.ప్రత్తి రైతుకు తప్పని తిప్పలు మండలంలో వరి తరువాత ప్రధానంగా సాగుచేసే వాణిజ్య పంట ప్రత్తి.ఈ రైతులు కూడా వర్షాభావం తో ఇబ్బందులు పడు తున్నారు.వర్షాలు లేక ప్రత్తి మొక్కలు వడలిపోతున్నాయని, ఈ సమయంలోమొక్కలకు ఎరువులను అందించాల్సిన దశ అని,ఈ వాతావరణ పరిస్థితుల వల్ల పెనుబంక, పిండినల్లి వంటి తదితర చీడపీడలు కూడా మొక్కల నాషిస్తున్నాయని వాపోతున్నారు. ఏది ఏమైనా ఈ సమయంలో ఒక్కటి,రెండు తుఫాన్లు పడితే రైతులకు లక్షల రూపాయల వర్షాలు అనటంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.



## నేడు మధిరకు రానున్న డిప్యూటీ సీఎం, ముగ్గురు మంత్రులు

- రూ.630 కోట్లతో జవహర్ లిఫ్ట్ స్కీంకు భూమి పూజ



**మధిర ఆగస్టు 9 ప్రభాతవార్త :**

మధిర మండలం వంగవీడు గ్రామంలో రూ.630 కోట్ల తో నూతనంగా చేపట్టనున్న లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భూమి పూజ చేయనున్నారు. సాగర్ ఆయకట్టు చివరి భూములకు పూర్తిస్థాయిలో సాగునీటి ని అందించేందుకుగాను ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఈ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ భూమి పూజ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరుకానున్నారు. హైదరాబాద్ నుండి బయలుదేరి గుంటూరు నాగార్జున యూనివర్సిటీ లో జరగనున్న వివాహ వేడుకకు హాజరై అటువంటి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు డిప్యూటీ సీఎంతో పాటు మంత్రులు చేరుకోనున్నారు. వంగవీడు గ్రామంలో జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముకు భూమి పూజ అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు పాల్గొంటారు. అనంతరం మధిర నుండి బయలుదేరి దేవాదుల ప్రాజెక్టు సందర్శనకు గాను బయలుదేరి వెళ్ళనున్నారు. ఈ మేరకు వంగవీడు గ్రామంలో ఏర్పాట్లను అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్యవేక్షించారు.

- కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : సూరంశెట్టి

వంగవీటి గ్రామంలో ఆదివారం పండుగలా నిర్వహించనున్న జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ భూమి పూజ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని రైతులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ కోరారు.

## పోలీస్ శాఖలో రక్షాబంధన్ వేడుకలు

- అధికారులకు రాఖీలుకట్టిన మహిళా అధికారులు





**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 9 – ప్రభాతవార్త:**

రక్షాబంధన్ వేడుకల సందర్భంగా పోలీసు అధికారులు రాఖీ వేడుకలను నిర్వహించారు. కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని విధి నిర్వహణలో ఉన్న పోలీసు అధికారులకు తోటి మహిళా అధికారులు రాఖీలు కట్టి తమ సోదరభావాన్ని చూపించారు. కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్‌తో పాటు ఇతర అధికారులకు మహిళా పోలీసు అధికారులు రాఖీలు కట్టారు.